# సమ్మిళిత సామాజికాభివృద్ధిలో దివ్యాంగుల పాత్ర !

## (03 డిసెంబర్ "అంతర్జాతీయ దివ్యాంగుల దినం" సందర్భంగా)

ఒక వ్యక్తి దీర్ఘ-కాలం పాటు శారీరక, మానసిక, మేధో లేదా స్పర్శ బలహీనతలు కలిగి సమాజంలో తమ సామర్థ్యాలను పూర్తిగా వినియోగించుకోవడంలో విఫలం కావడాన్ని "దివ్యాంగులు, అంగవైకల్యం కల వారు లేదా వికలాంగులు" వర్గంగా చూస్తారు. ప్రపంచవ్యాప్తంగా 16 శాతం జనాభా వికలాంగులుగా జీవితాలను భారంగా గడుపుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా 80 శాతం దివ్యాంగులు అభివృద్ధి చెందిన దేశాల్లోనే ఉన్నారని, వీరిలో 46 శాతం వయోవృద్ధులు ఉన్నట్లు తెలుస్తున్నది. ప్రతి ఐదుగురితో ఒక్క మహిళ, ప్రతి 10 మందిలో ఒక పిల్లాడు అంగవైకల్య వలయంలో చిక్కుకుంటున్నారు. దివ్యాంగుల్లో సగం మందికి వైద్య సదుపాయాలు అందడం లేదని, 70 శాతం మందికి వీల్‌చైర్ అవసరం ఉందని, 90 శాతం మందికి వినికిడి పరికరాలు అందవలసి ఉందని తేలింది. పౌర సమాజంలో దివ్యాంగులు నిరాదరణ, వివక్ష, చిన్న చూపు, చీదరింపు, అగౌరవం లాంటివని ఎదుర్కొంటున్నారు. వీరికి అందవలసిన గుర్తింపు, గౌరవం, మానవ హక్కులు, ఉద్యోగ ఉపాధులు , నాయకత్వ అవకాశాలు అందడం లేదు.

**సమ్మిళిత సుస్థిర భవితకు దివ్యాంగులకు నాయకత్వ బాధ్యతలు:**

దివ్యాంగుల సమస్యలను అధ్యయనం చేసిన ఐరాస-డబ్ల్యూహెచ్‌ఓ ప్రతి ఏట 03 డిసెంబర్‌న ప్రపంచ దేశాలు "అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం" జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. అంతర్జాత దినం – 2025 ఇతివృత్తంగా "దివ్యాంగుల ఉన్నతికి సమ్మిళిత సామాజికాభివృద్ధి" అనబడే అంశాన్ని తీసుకున్నారు. సామాన్య జనానికి సమానంగా దివ్యాంగులకు వైద్య ఆరోగ్య సంరక్షణ చర్యలు వేగం పుంజుకోవాలని, ఈ దిశగా ఐరాస పలు సూచనలు, సలహా సహాయాలను అందించడానికి ముందుకు రావడం హర్షదాయకం. వికలాంగులను గౌరవించడం, విద్య అందించడం, సాధికారతను శక్తివంతం చేయడం, మానవ హక్కులను పరిరక్షించడం, దివ్యాంగ విజేతలను సన్మానించడం లాంటివి ఈ వేదికపై చర్చించడం కొనసాగుతున్నది. ప్రపంచ దివ్యాంగుల్లో 56 శాతం మహిళలు, 44 శాతం పురుషులు ఉన్నారు. దివ్యాంగుల్లో 69 శాతం వరకు గ్రామీణ జనాభా మాత్రమే ఉండడం గమనించారు.

**దివ్యాంగుల్లో విజేతలు :**

భారత్‌లో దాదాపు 8 శాతం జనాభా వికాంగులుగా నమోదు అయ్యారు. దివ్యాంగుల్లో 21 రకాల వైకల్యాలు కనిపిస్తాయి. వీటిలో ముఖ్యమైనవిగా దృష్టి దోషం (అంధత్వం, మంద దృష్టి), వినికిడి లోపం (చెవుడు, వినికిడి మందగించడం), మాట్లాడలేక పోవడం (మూగతనం, మాటల్లో స్పష్టత కొరవడడం), నడక లోపం(లిప్రసీ చికిత్స పొందిన వారు, సెరిబ్రల్ పాల్సీ, మరగుజ్జు లోపం, కండరాల లోపం, ఆసిడ్ దాడి బాధితులు), మానసిక వైకల్యం, బహు అంగవైకల్యం, రక్త రుగ్మతలు(హిమోఫిలియా, తలసేమియా, సికిల్ సెల్ రుగ్మత), నరాల బలహీనత (మల్టిపుల్ స్లిరోసిస్, పార్కిన్‌సన్ వ్యాధి), ఇతర వైకల్యాలు వస్తాయి. దివ్యాంగుల్లో 20 శాతం నడక లోపం, 18.9 శాతం వినికిడి లోపం, 18.8 శాతం దృష్టి దోషం, 5.6 శాతం మానసిక వైకల్యం కలిగిన వారు ఉన్నారు. వైకల్యాన్ని జయించి విజేతలుగా నిలిచిన భారతీయ ప్రముఖుల్లో శాస్త్రీయ నాట్యకారిణి సుధా చంద్రన్ (నడక లోపం), సంగీత దర్శకుడు రవీంద్ర జైన్ (దృష్టి దోషం), టీవీ నిర్వాహకులు రామకృష్ణన్ (నడక లోపం), బ్యాడ్మింటన్ ఆటగాడు గిరీష్ శర్మ (నడక లోపం), క్రికెటర్ ప్రీతి శ్రీనివాసన్ (నడక లోపం), డాక్టర్ సత్యేంద్ర జైన్ (నడక లోపం), టెన్నిస్ క్రీడాకారుడు ప్రభు (నడక లోపం), స్కైడైవర్ విశ్వనాథన్ (నడక లోపం) పర్వతారోహకురాలు అరుణ సిన్హా (నడక లోపం)లాంటి పెద్దలు ఉన్నారు.

కలాంగులకు ఉచిత ప్రయాణ సదుపాయాలు, ఉత్తమ జీవనశైలి అందించడం, అన్ని రంగాల్లో ప్రాధాన్యం ఇవ్వడం, ఉచిత విద్య, సామాజిక భద్రత, డిజిటల్ వనరుల అందుబాటు, సమాచార కల్పన, ఉచిత వైద్యం, దివ్యాంగుల హక్కుల సంరక్షణ, ఉచిత న్యాయ సేవలు, ఉద్యోగాల్లో తగిన రిజర్వేషన్లు లాంటి చేయూతను ఇవ్వడం ప్రభుత్వ పౌర సమాజ సనీస బాధ్యత అని తెలుసు కోవాలి. దివ్యాంగుల్లో ఆనందాల వెలుగులు చూడాలి. వికలాంగుల సేవలు దేశాభివృద్ధికి తోడ్పడాలి. దివ్యాంగుల్లో దైవత్వాన్ని దర్శించాలి. మేం ఉన్నామనే భరోసాను ఇవ్వాలి. వికలాంగుల ఆత్మవిశ్వాసాన్ని ఇనుమడింపజేయాలి. వారి వారి సామర్థ్యాలను బట్టి తగు అవకాశాలను కల్పించాలి. దివ్యాంగుల ముఖాలపై నవ్వుల పువ్వులు వికసించా విధం మానవ సమాజం స్పందించాలి.

–ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# ఏఐతో సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ భారీ వృద్ధికి సిద్ధంగా ఉన్న మీడియా- వినోద రంగం

న్యూఢిల్లీ, డిసెంబర్ 2:కృత్రిమ మేధస్సు రాకతో సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ మీడియా, వినిద రంగం (ఎం-ఈ) రంగం భారీ వృద్ధి సాధించేందుకు సిద్ధంగా ఉందని కేంద్ర సమాచార- ప్రసార మంత్రిత్వ శాఖ (ఐఎన్‌బీ) కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు అన్నారు. ఈ రోజు ముంబయిలో జరిగిన 12వ సీఐఐ 'బిగ్ పిక్చర్ సదస్సు'లో 'ది ఏఐ ఎరా – బ్రిడ్జింగ్ క్రియేటివిటీ అండ్ కామర్స్' అనే ఇతివృత్తంపై ఆయన ప్రారంభోపన్యాసం చేశారు. 'ప్రపంచ పోటీ సృజనాత్మక ఆర్థికవ్యవస్థ కోసం ప్రాధాన్యతతో కూడిన భారతదేశ విధాన సంస్కరణలు' అనే సీఐఐ వైట్ పేపర్‌ను కూడా ఆయన విడుదల చేశారు.

వేవ్స్ సదస్సును కేవలం ఒక స్వతంత్ర కార్యక్రమంగా కాకుండా కొనసాగుతున్న ఉద్యమంలో ఒక భాగంగా చూడాలని ఆయన పరిశ్రమను కోరారు. ఈ ఉద్యమం సృజనాత్మకత, ఆవిష్కరణ, పురోగతిలో నిరంతరం కొత్త శిఖరాలను అధిరోహించేలా ప్రేరేపిస్తుందని పేర్కొన్నారు. "వేవ్స్ సదస్సు అనేది ఒక కార్యక్రమం కంటే ఎక్కువ. ఇదొక ఉద్యమం. ఈ ప్రయాణంలో ప్రతి అంశం క్రితం విషయాలపై ఆధారపడి ఉంటుందని మన ప్రధాన మంత్రి నిరంతరం మనకు గుర్తు చేస్తున్నారు. ఒక పరిశ్రమగా మనం ఎక్కడ ఉన్నాం. కలిసి ఎలా ముందుకు సాగగలం అనే దాని గురించి ఆలోచించమని ఆయన మనల్ని కోరుతున్నారు" అని శ్రీ సంజయ్ జాజు వ్యాఖ్యానించారు.

ఆహారం, ఇళ్లు, బట్టలతో పాటు వినోదం అనేది నాగరికతకు ఒక ప్రాథమిక మూలస్తంభంగా మారిందని.. ఇది కేవలం ఆర్థిక వృద్ధికి మాత్రమే కాకుండా సామాజిక సామరస్యం, సంతోషానికి కూడా అత్యవసరమని కేంద్ర సమాచార – ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి ప్రధానంగా పేర్కొన్నారు. "మన రంగానికి ఉన్న నిజమైన విలువ సంఖ్యలకు మించినది. ఇది ప్రజలను కలుపుతుంది.. సామరస్యాన్ని పెంపొందిస్తుంది.. దేశాలను ఒకదానితో ఒకటి అనుసంధానిస్తుంది" అని ఆయన ఉద్ఘాటించారు.

భారతదేశ సృజనాధారిత ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు ఒక కోటి కంటే ఎక్కువ మందికి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా జీవనోపాధి అందిస్తోందన్న ఆయన.. జాతీయ జీడీపీలో సుమారు రూ. 3 లక్షల కోట్లు వాటాను ఇది కలిగి ఉందని పేర్కొన్నారు. మౌఖిక సంప్రదాయాల నుంచి మొదలుకొని లిఖితపూర్వక, దృశ్య రూపాల వరకు మూడు విభాగాలుగా భారత్‌కు ఉన్న గొప్ప కథన వారసత్వం గురించి ప్రముఖంగా ప్రస్తావించారు. దీనిని వేవ్స్ సదస్సులో భారత్ పెవిలియన్, ఇప్పుడు భారతీయ చలన చిత్ర జాతీయ మ్యూజియంలో ప్రదర్శించినట్లు తెలిపారు. "ఈ వారసత్వం ఉన్నప్పటికీ ప్రపంచ ఎం-ఈ మార్కెట్‌లో భారత్ 2 శాతం వాటాను మాత్రమే కలిగి ఉంది. మన సృజనాత్మక సామర్థ్యాన్ని ప్రపంచ గుర్తింపును పొందే ఉత్పత్తులు, కథనాలుగా మార్చడమే మన ముందున్న సవాలు" అని ఆయన పేర్కొన్నారు.

కంటెంట్ సృష్టితో పాటు వినియోగాన్ని కృత్రిమ మేధ మార్చేస్తున్న ప్రస్తుత సమయంలో ప్యాషన్‌ను వాణిజ్యంగా మార్చాలన్న సవాలు తీసుకోవాలని పరిశ్రమను శ్రీ సంజయ్ జాజు కోరారు. అంతిమంగా ఈ రంగానికి వాణిజ్యపరమైన లాభాలే స్థిరత్వాన్ని అందిస్తాయని ఆయన అన్నారు. "ఏఐ వినోదాన్ని మార్చేస్తోంది. మనం కొత్త సాంకేతికతలను స్వీకరించకపోతే ప్రపంచంలో మన వాటా తగ్గిపోతుంది" అని ఆయన వ్యాఖ్యానించారు. భారతదేశ ఆరెంజ్ ఆర్థిక వ్యవస్థ ప్రారంభమే ఆలోచనలు, ఊహల ప్రారంభమని అని ఆయన అన్నారు. సాంస్కృతిక బలాన్ని సృజనాత్మక సామర్థ్యాలుగా మార్చుకునే సామర్థ్యం దేశానికి ఉండాలన్న ఆయన.. "సాంకేతికతతో కూడిన కథనాలే ఈ రోజుల్లో అమ్ముడవుతాయి" అని వ్యాఖ్యానించారు.

"ఎదుగుతున్న ఆర్థిక శక్తిగా భారతదేశ కథనాలు ప్రపంచంలోని అన్ని ప్రాంతాలకు చేరుకోవాలి. ఇదే మన సాఫ్ట్ పవర్ సారాంశం" అని శ్రీ సంజయ్ జాజు ఉద్ఘాటించారు.

ఈ రంగంలో కార్యకలపాలను సులభతరం చేసే పాత్ర ప్రభుత్వానికి ఉందన్న సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి.. అనుకూలమైన వాతావరణం, సమాన అవకాశాలు, ఆర్థిక ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందిస్తోందని స్పష్టం చేశారు. మీడియా, వినోద రంగాన్ని ముందుకు తీసుకెళ్లాల్సింది పరిశ్రమే అని ఆయన అన్నారు. నైపుణ్యాల విషయంలో అంతరాలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపిన ఆయన.. దీని కోసం ముంబయిలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ టెక్నాలజీస్‌ను (ఐఐసీటీ) ఏర్పాటు చేసేందుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. విజయవంతమైన ప్రభుత్వ-పరిశ్రమ భాగస్వామ్యానికి దీనిని ఒక ఉదహారణగా పేర్కొన్న ఆయన.. ఈ పరిశ్రమ-ఆధారిత నమూనా ఇప్పటికే శ్రేష్ఠత, ఆవిష్కరణల విషయంలో ప్రశంసలు అందుకుందన్నారు. గోరేగావ్‌లోని ఫిల్మ్ సిటీలో ఉన్న ఐఐసీటీ ప్రాంగణ నిర్మాణం రెండు సంవత్సరాల్లో పూర్తవుతుందని, ఎన్ఎఫ్‌డీసీ క్యాంపస్ ఇప్పటికే పనిచేస్తోందని ఆయన తెలియజేశారు. క్రియేటర్స్ సరైన పెట్టుబడిదారులను, కొనుగోలుదారులను పొందేందుకు వేవ్స్ బజార్ ఒక వేదికను అందించిందని కూడా ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో శ్రీ గౌరవ్ బెనర్జీ (సీఐఐ నేషనల్ కౌన్సిల్ ఆన్ మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ ఛైర్మన్, సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్స్ ఇండియా ఎండీ-సీఈఓ), శ్రీ రాజన్ నవాని (సీఐఐ నేషనల్ కౌన్సిల్ ఆన్ మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ కో ఛైర్మన్, జెట్‌సింథసిస్ ఎండీ-సీఈఓ), శ్రీమతి గుంజన్ సోని (సీఐఐ నేషనల్ కౌన్సిల్ ఆన్ మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ కో-ఛైర్మన్, యూట్యూబ్ ఇండియా ఎండీ), ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా విడుదల చేసిన వైట్ పేపర్‌ను సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి విడుదల చేశారు. ఎం-ఈ రంగ భవిష్యత్తుకు అవసరమైన విధానపరమైన చర్యల సమగ్ర మార్గసూచిని ఇది అందిస్తోంది. వృద్ధిని నడిపించేందుకు, ఆవిష్కరణలను పెంపొందించడానికి, భారతదేశాన్ని ప్రపంచ సృజనాధారిత ఆర్థిక వ్యవస్థలో ఒక నాయకుడిగా నిలిపేందుకు కార్యాచరణ సిఫార్సులను ఇది తెలియజేస్తోంది.

ఈ సందర్భంగా సీఐఐ ఎం-ఈ ఇన్వెస్టర్స్ మీట్, సీఐఐ వేవ్స్ బజార్‌లను కూడా ప్రారంభించారు.

# సీఎం పర్యటనపై ఏర్పాట్ల పరిశీలన



వరంగల్, డిసెంబర్ 2:వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో శుక్రవారం నిర్వహించే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభా స్థలాన్నినర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీతం సింగ్ పరిశీలించారు. సభ నిర్వహణ స్థలం, హెలిప్యాడ్ ను పరిశీలించి, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని పోలీస్ అధికారులను సీపీ ఆదేశించారు.

నర్సంపేట పట్టణం నుండి సభా స్థలం వరకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని, అదేవిధంగా శంకుస్థాపనలు చేసే ప్రాంతాల్లో కూడా పోలీస్ అధికారులు ఉండాలని సూచించారు. అనేక ప్రాంతాల నుండి వస్తున్న ప్రజలకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూడడంతో పాటు ప్రమాదాలు జరగకుండా నివారించాలని తెలిపారు. అంబులెన్స్ లను సైతం సిద్ధం చేసి ఉంచాలని సూచించారు. వీరి వెంట వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత కుమార్, నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, సిఐ రఘుపతి రెడ్డి, ఎస్ఐతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**రూ.1000 కోట్ల విలువైన అభివృద్ధి వనులకు శంకుస్థాపనలు :**

సీఎం రేవంత్ రెడ్డి నర్సంపేటకు వస్తున్న సందర్భంగా నర్సంపేట పట్టణంలో రూ. 1000కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసే పరిస్థితి ఉన్నట్లు తెలిసింది. ఈ అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం శంకుస్థాపన చేస్తారని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పదేపదే పలు మీటింగ్ లలో ప్రకటించారు.

# ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

అమరావతి, డిసెంబర్ 2:స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతల విషయంలో ఎలాంటి లోటు లేకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసు శాఖ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించింది. తొగుట సీఐ లతీఫ్ ఆధ్వర్యంలో పోలీసు బలగాలు రాయపోల్ మండల కేంద్రంలోని ప్రధాన వీధులతో పాటు వడ్డేపల్లి, రాంసాగర్ గ్రామాల్లో ఫ్లాగ్‌మార్చ్ ను నిర్వహించారు.

ఈసందర్భంగా సిఐ లతీఫ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో చట్ట సమాధాన పరిస్థితులపై ప్రజల్లో నమ్మకం కల్పించేందుకు, గ్రామాల్లోనూ ప్రత్యేక పహారా చేపడతామని సీఐ తెలిపారు. ఎవరైనా ఆచరణలో ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎలాంటి ప్రలోభాలకు, బెదిరింపులకు లొంగవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో రాయపోలు ఎస్సై మానస క్యూ ఆర్టి టీమ్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్‌వేర్ డిజైన్, డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్ స్నాతకోత్సవ కార్యక్రమానికి హాజరైన రాష్ట్రపతి

న్యూఢిల్లీ, డిసెంబర్ 2: న్యూఢిల్లీలోని పాదరక్షల తయారీ, అభివృద్ధి సంస్థ (ఎఫ్ డీడీఐ) స్నాతకోత్సవానికి భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము నేడు (డిసెంబర్ 1, 2025) హాజరయ్యారు.

ఈ సందర్భంగా రాష్ట్రపతి ప్రసంగిస్తూ.. నేడు భారత్ మరింత స్వయంపరిపూర్ణ దేశంగా మారుతూ.. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో తన పాత్రను విస్తరించేందుకు కృషి చేస్తోందని అన్నారు. పాదరక్షల రంగానికి ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ కింద "చాంపియన్ సెక్టార్" హోదా ఇచ్చినందుకు వాణిజ్య, పరిశ్రమ మంత్రిత్వ శాఖలోని పరిశ్రమ, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగంపై ప్రశంసలు కురిపించారు. పాదరక్షల రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం అనుకూల వ్యవస్థను, ప్రోత్సాహకాలను అందిస్తోందని తెలిపారు.

పాదరక్షల ఉత్పత్తి, వినియోగంలో ప్రపంచంలోనే భారత్ రెండో స్థానంలో ఉందని రాష్ట్రపతి పేర్కొన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో దేశ పాదరక్షల ఎగుమతులు 2,500 మిలియన్ డాలర్లకు పైగా ఉండగా.. దిగుమతులు సుమారు 680 మిలియన్ డాలర్లుగా ఉన్నాయని చెప్పారు. దేశంలో పాదరక్షల ఎగుమతులు.. దిగుమతుల కంటే దాదాపు నాలుగు రెట్లు అధికంగా ఉన్నాయని పేర్కొన్నారు. దీంతో ప్రపంచంలోనే పాదరక్షల కీలక ఎగుమతిదారునిగా భారత్ మారిందని తెలిపారు. అయినప్పటికీ మన ఎగుమతులను మరింత పెంచేందుకు.. పాదరక్షల వ్యాపారాన్ని విస్తరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ విస్తరణ వలన విద్యార్థులు వ్యాపారవేత్తలుగా మారేందుకు, ఉపాధిని సృష్టించేందుకు, సంస్థల్లో ఉద్యోగ అవకాశాలను పెంచేందుకు దోహదపడుతుందన్నారు.

ఎఫ్ డీడీఐ, నార్తాంప్టన్ విశ్వవిద్యాలయం మధ్య ఒప్పందం కుదరడంపై రాష్ట్రపతి హర్షం వ్యక్తం చేశారు. ఇది భారత్, బ్రిటన్ మధ్య ఉన్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం పరిధిలో దేశ సహకారం మరింత పెరుగుతుందనే దానికి సూచికగా అభివర్ణించారు. ఈ ఒప్పందం మానవ మనుగడకు ఉపకరించే పదార్థాలు, పునరావృత ఆర్థిక విధానాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు ఆమె పేర్కొన్నారు.. ఇలాంటి ప్రయత్నాలు పర్యావరణ పరిరక్షణపై రెండు దేశాల నిబద్ధతను ప్రతిబింబిస్తాయని ఆమె అన్నారు.

పాదరక్షల తయారీ రంగంలో అనేక ముఖ్యమైన కోణాలు ఉన్నాయని రాష్ట్రపతి తెలిపారు. పట్టభద్రులవుతున్న విద్యార్థులు తమ పని ద్వారా సమాజం, దేశానికి బహుముఖంగా సేవ అందించాలనే విశాల దృష్టితో తమ రంగంలో ముందుకు సాగాలని ఆమె వారికి సూచించారు.


# ఎఫ్ఎంబీఏపీలోని ఎఫ్ఎంపీ కింద ఆంధ్రప్రదేశ్‌కు ఆర్థిక సహాయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 2:దేశంలోని ప్రధాన, మధ్య తరహా నీటిపారుదల ప్రాజెక్టులు కలిగిన అన్నీ ప్రాంతాల్లో నీరు నిలిచిపోవడం, ఉప్పు/క్షార ప్రభావిత నేలలను గుర్తించేందుకు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ పరిధిలోని జోధ్‌పూర్ ప్రాంతీయ రిమోట్ సెన్సింగ్ సర్వీస్ సెంటర్‌తో కలిసి కేంద్ర జల కమిషన్ 2003-2008 కాలంలో ఓ అధ్యయనాన్ని నిర్వహించింది. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం నీరు నిలిచిపోయిన భూభాగం 28.267 వేల హెక్టార్లు, ఉప్పు ప్రభావిత భూభాగం 12.933 వేల హెక్టార్లుగా ఉందని ఈ అధ్యయనం తెలిపింది. అదే విధంగా బుడమేరు మళ్లింపు కాలువలో 11.900 కిలోమీటర్ల పొడవు వరదలకు గురయ్యే ప్రమాదం ఉన్న ప్రాంతంగా గుర్తించినట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెల్లడించినట్లు తెలిపింది.

వరద నియంత్రణ, సరిహద్దు ప్రాంతాల కార్యక్రమంలోని వరద నియంత్రణ కార్యక్రమం కింద వరద నివారణ, డ్రైనేజీ అభివృద్ధి, సముద్ర తీరం కోతను తగ్గించే పనుల కోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది. సాధారణ కేటగిరీ రాష్ట్రాలకు రూ. 100 కోట్ల కనీస పరిమితి, ప్రత్యేక కేటగిరీ, కొండప్రాంత రాష్ట్రాలకు రూ. 50 కోట్ల పరిమితి కలిగిన కొత్త, కీలక వరద నిర్వహణ ప్రాజెక్టులు మాత్రమే నిధుల కోసం పరిగణలోకి తీసుకుంటుంది. వాటితో పాటు ప్రధాన అంతర్-రాష్ట్ర నదులపై ఆధునిక సాంకేతికత , వినూత్న సామాగ్రి/పద్ధతులను అవలంబించడం, ఒక చట్టం ద్వారా లేదా తగిన కార్యనిర్వాహక ఉత్తర్వు ద్వారా ఫ్లడ్ ప్లెయిన్ జోనింగ్‌ను అమలు చేసే రాష్ట్రాలను మాత్రమే నిధుల కోసం పరిశీలిస్తుంది.

ప్రాజెక్టుల కోసం నిధుల విధానం జనరల్ కేటగిరీ రాష్ట్రాల్లో 60 శాతం కేంద్రం-40 శాతం రాష్ట్రం.. ప్రత్యేక కేటగిరీతో పాటు కొండ ప్రాంత రాష్ట్రాలకు 90 శాతం కేంద్రం-10 శాతం రాష్ట్ర వాటా ఉంటుంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి వచ్చిన ఏ ప్రాజెక్ట్ ప్రతిపాదన కూడా సహాయం కోసం పరిశీలనలో లేదు.ఈ సమాచారాన్ని జల శక్తి రాష్ట్ర మంత్రి శ్రీ రాజ్ భూషణ్ చౌదరి నేడు రాజ్యసభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానంలో అందించారు.

# కాంగ్రెస్ పార్టీ ద్వారానే గ్రామాల అభివృద్ధి..



ఖమ్మం, డిసెంబర్ 2: గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. చెన్నూరు మండలం కొమ్మెర గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు సత్యానంద్ గౌడ్ తన అనుచర వర్గంతో కలిసి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

స్థానిక క్యాంప్ కార్యాలయంలో మంత్రి వివేక్ వెంకటస్వామి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు.


ఆహ్వానం

ఉదయ సాహితి తెలంగాణ




7
డిసెంబర్ 2025
ఆదివారం
ఉ॥ 9.30 గంటలకు

వేదిక :
ఎన్.టి.ఆర్. ఆడిటోరియం,
సురవరం ప్రతాపరెడ్డి
తెలుగు విశ్వవిద్యాలయం,
నాంపల్లి, హైదరాబాద్.



అందరూ ఆహ్వానితులే !

ఉదయ సాహితి - తెలంగాణ

ప్రముఖ కవి, రచయిత, విమర్శకులు శ్రీ దాస్యం సేనాధిపతి గారి
70వ జన్మదినోత్సవ సందర్భంగా వెలువరించిన

అక్షర గీతం (సప్తతి సంచిక)
ఆవిష్కరణ సభ

ముఖ్య అతిథి : శ్రీ సి.హెచ్. విద్యాసాగర్ రావు గారు, మహారాష్ట్ర పూర్వ గవర్నర్
గ్రంథావిష్కర్త : డా. కె.వి. రమణాచారి గారు, ఐ.ఏ.ఎస్. రిటైర్డ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారులు
సభాధ్యక్షులు : డా. సుద్దాల అశోక్‌తేజ గారు, ప్రముఖ కవి, జాతీయ ఉత్తమ సినీ గేయ పురస్కార గ్రహీత
సభా ప్రారంభకులు : శ్రీ అమర్‌సింగ్ తిలావత్ గారు - (దాస్యం బాల్యమిత్రులు) ఉమ్మడి ఆం.ప్ర రాష్ట్ర మాజీ మంత్రివర్యులు
ప్రార్థనా గీతం : శ్రీమతి సావిత్రి రంజోల్కర్ గారు - నవీ ముంబై, సంపాదకులు-అక్షర గీతం
అక్షర గీతం నేపథ్య వివరణ : శ్రీ శ్రీదాస్యం లక్ష్మయ్య గారు, రాష్ట్ర అధ్యక్షులు, ఉదయ సాహితి, తెలంగాణ, ప్రధాన సంపాదకులు, అక్షర గీతం
విశిష్ట అతిథులు : డా. ఏనుగు నరసింహారెడ్డి గారు, సంచాలకులు, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ
డా. నలిమెల భాస్కర్ గారు, బహుభాషావేత్త, కేంద్ర సాహిత్య అకాడమీ అనువాద అవార్డు గ్రహీత, కరీంనగర్.
శ్రీ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ గారు, జాయింట్ సెక్రటరీ, మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల విద్యాలయాలు, తెలంగాణ
గౌరవ అతిథులు : డా. అమ్మంగి వేణుగోపాల్ గారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ తొలి కాళోజీ పురస్కార గ్రహీత
డా. నామోజు బాలాచారి గారు, కార్యదర్శి, తెలంగాణ సాహిత్య అకాడమి
శ్రీ బైస దేవదాస్ గారు, సంపాదకులు, నేటి నిజం
ఆత్మీయ అతిథులు - అభినందన సందేశాలు :
ఆచార్య మసన చెన్నప్ప గారు, ప్రముఖ సాహితీవేత్త
శ్రీ మౌనశ్రీ మల్లిక్ గారు, ప్రముఖ కవి, ఉత్తమ సినీ గేయ రచయిత
శ్రీ సరికొండ కోటంరాజు గారు, శ్రీ సరస్వతీ విద్యాపీఠం, సీనియర్ కార్యకర్త
డా. దాస్యం విజయ కుమార్, ప్రముఖ వైద్యులు, (దాస్యం సోదరులు)-నిర్మల్.
శ్రీమతి అయినంపూడి శ్రీలక్ష్మి గారు, అక్షర యాన్, వ్యవస్థాపకురాలు
శ్రీ అనుముల దయాకర్ గారు, శాతవాహన టైమ్స్ ఎడిటర్-ఆదిలాబాద్.
మేజర్ శ్రీ రేళ్ల సంజీవ్ గారు, అసిస్టెంట్ ప్రొఫెసర్, కరీంనగర్.
శ్రీ కొత్త అనిల్ కుమార్ గారు, సాహితీ గౌతమి ప్రధాన కార్యదర్శి, కరీంనగర్.
పుస్తక పరిచయం : శ్రీమతి ధూళిపాళ అరుణ గారు, ప్రముఖ కవయిత్రి, రచయిత్రి
తొలి ప్రతి స్వీకర్త : శ్రీ ఆశ్వాపురం వేణుమాధవ్ గారు, చాత్తాద శ్రీవైష్ణవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు
సభా సమన్వయం : డా. పోరెడ్డి రంగయ్య గారు, ప్రముఖ కవి, రచయిత, రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉదయసాహితి, తెలంగాణ.
వందన సమర్పణ : శ్రీమతి మూర్తి శ్రీదేవి గారు, సంపాదకురాలు-అక్షరగీతం, రాష్ట్ర మహిళా కార్యదర్శి, ఉ.సా.తె.

ఆహ్వానించువారు :
రమాదేవి కులకర్ణి, రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉ.సా.తె.
వురిమళ్ల సునంద, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉ.సా.తె.
డా. తులసి వెంకట రమణాచార్యులు, రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఉ.సా.తె.
లక్ష్మి పద్మజ దుగ్గరాజు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి, ఉ.సా.తె.

# మహిళా క్రికెట్ ప్రపంచ కప్ ఛాంపియన్లు ప్రతీకా రావల్, స్నేహ్ రాణా, రేణుకా సింగ్ ఠాకూర్‌లకు ఓఎస్‌డీ (క్రీడలు)గా పదోన్నతి కల్పించిన భారతీయ రైల్వే

మహిళా క్రికెట్ ప్రపంచ కప్ ఛాంపియన్లు ప్రతీకా రావల్, స్నేహ్ రాణా, రేణుకా సింగ్ ఠాకూర్‌లకు ఓఎస్‌డీ (క్రీడలు)గా పదోన్నతి కల్పించిన భారతీయ రైల్వే2025 ఐసీసీ మహిళల ప్రపంచ కప్ గెలుచుకున్న భారత జట్టు సభ్యులైన ప్రతీకా రావల్, స్నేహ్ రాణా, రేణుకా సింగ్ ఠాకూర్‌లకు భారతీయ రైల్వే పదోన్నతి కల్పించింది. ఐసీసీ ప్రపంచ కప్‌లో అసాధారణ ప్రతిభకు గానూ ఈ ముగ్గురు మహిళా క్రికెటర్లను అవుట్-ఆఫ్-టర్న్ పదోన్నతి ద్వారా గ్రూప్ 'బి' ఆఫీసర్-గ్రేడ్ పోస్టులో ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (క్రీడలు)గా నియమించింది.

ఈ ముగ్గురు క్రీడాకారిణులు 7వ సీపీసీ ప్రకారం పే మ్యాట్రిక్స్ లెవల్-8 కింద గ్రూప్ 'బి' గెజిటెడ్ అధికారి పొందే వేతనం, ప్రయోజనాలకు అర్హులు అవుతారు. రైల్వేస్ స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డు ఈ నిర్ణయం ద్వారా ఈ ముగ్గురు మహిళా క్రికెటర్లకు ఆర్థిక భద్రతను కల్పించడంతో పాటు వారికి పరిపాలనా బాధ్యతలను కూడా అప్పగించింది.

రైల్ భవన్‌లో నవంబరు ప్రారంభంలో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర రైల్వేలు, సమాచార, ప్రసారాలు, ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ మంత్రి శ్రీ అశ్వినీ వైష్ణవ్ ఈ ముగ్గురు అథ్లెట్లను సత్కరించారు.

నార్తర్న్ రైల్వేలో సీనియర్ క్లర్క్‌గా పనిచేస్తున్న ప్రతీకా రావల్ ఇప్పుడు గ్రూప్ 'బి' గెజిటెడ్ పోస్టు ఓఎస్‌డీ (క్రీడలు)గా పదోన్నతి పొందారు. ఢిల్లీకి చెందిన ఓపెనింగ్ బ్యాటర్ అయిన రావల్... భారత్ ప్రపంచ కప్ గెలవడంలో కీలక పాత్ర పోషించారు.

నార్తర్న్ రైల్వేలో జూనియర్ క్లర్క్‌గా పనిచేస్తున్న రేణుకా సింగ్ ఠాకూర్ ఇప్పుడు గ్రూప్ 'బి' గెజిటెడ్ పోస్టు ఓఎస్‌డీ (క్రీడలు)గా పదోన్నతి పొందారు. కుడిచేతి వాటం మీడియం-ఫాస్ట్ బౌలర్ అయిన ఠాకూర్... కీలక మ్యాచ్‌లలో అద్భుతమైన స్పెల్‌లతో స్థిరంగా రాణించి మ్యాచ్ విన్నర్‌గా నిలిచారు.

నార్తర్న్ రైల్వేలో కమర్షియల్ కమ్ టికెట్ క్లర్క్‌గా పనిచేస్తున్న స్నేహ్ రాణా ఇప్పుడు గ్రూప్ 'బి' గెజిటెడ్ పోస్టు ఓఎస్‌డీ (క్రీడలు)గా పదోన్నతి పొందారు. ఉత్తరాఖండ్‌కు చెందిన ఈ ఆల్‌రౌండర్ ప్రపంచ కప్‌లో బ్యాటింగ్, బౌలింగ్ రెండు విభాగాల్లోనూ అద్భుత ప్రదర్శనతో రాణించారు.

క్రీడా ప్రతిభను ప్రోత్సహించడం, మద్దతునివ్వడంలో సుదీర్ఘ సంప్రదాయాన్ని భారతీయ రైల్వే కొనసాగిస్తోంది. రైల్వే క్రీడాకారులు ప్రపంచ వేదికపై దేశానికి ప్రాతినిధ్యం వహిస్తూనే ఉన్నారు.

# నెట్‌ఫ్లిక్స్ ద్వారా పర్యాటకానికి ప్రోత్సాహం


న్యూఢిల్లీ, డిసెంబర్ 2: నెట్‌ఫ్లిక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సర్వీసెస్ ఇండియాతో పర్యాటక మంత్రిత్వ శాఖ వాణిజ్యేతర అవగాహనా ఒప్పందాన్ని (ఎంఓయూ) కుదుర్చుకుంది. సినిమా తరహా కథనాల ద్వారా భారతదేశ పర్యాటక ప్రాంతాలకు ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం కల్పించాలనే లక్ష్యంతో ఈ ఒప్పందం చేసుకుంది.

సహజసిద్ధమైన ప్రకృతి ప్రాంతాలు, సాంస్కృతిక, వారసత్వ ప్రదేశాలతో పాటు ప్రత్యేకంగా గుజరాత్ లోని పర్యాటక ప్రాంతాలకు ప్రాచుర్యం కల్పించాలని ఈ ఎంఓయూలో పేర్కొన్నారు.

ఈ సమాచారాన్ని ఇవాళ లోక్ సభలో కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీ గజేంద్ర సింగ్ షెకావత్ లిఖితపూర్వకంగా తెలిపారు.

# పూర్తయిన ర్యాండమైజేషన్ ప్రక్రియ

## -కలెక్టర్ సమక్షంలో జీ.పీ ఎన్నికల పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్,
## -జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ,



నాగర్ కర్నూల్ డిసెంబర్ 2: 2వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలను ఎన్నికల నిబంధనలకు లోబడి నాగర్ కర్నూల్ జిల్లాలో మొదటి, రెండో విడతలో నిర్వహించే 13 మండలాల్లో ఎన్నికల విధుల్లో పాల్గొనే పోలింగ్ సిబ్బందికి సంబంధించి మొదటి, రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియను ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజ్యలక్ష్మి, అదనపు కలెక్టర్ దేవ సహాయం, పర్యవేక్షణలో ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు.

మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లాకు సంబంధించిన ఎన్నికల నిబంధనల ప్రకారం పోలింగ్ సిబ్బందికి సంబంధించిన మొదటి, రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, బాదావత్ సంతోష్ మాట్లాడుతూ? జిల్లాలోని గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన మొదటి విడత ఎన్నికలకు సంబంధించిన 6 మండలాల్లోని 1326 పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించే 3502 మంది పిఓ, ఓపిఓ సిబ్బందిని 7 మండలాల్లో రెండో దశ గ్రామపంచాయతీ ఎన్నికల సంబంధించి మొత్తం 1412 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 4106 మందిని రెండవ విడత ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేయడం జరిగిందని ఎన్నికల అధికారి తెలిపారు.

1412 పోలింగ్ కేంద్రాలకు పారదర్శకంగా ఎన్ఐసి సాఫ్ వేర్ వినియోగిస్తూ ఆన్ లైన్ లో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగింది. పిఓ లు, ఓపిఓలు ఉన్నారని తెలిపారు. మొదటి విడతలో జరిగే ఎన్నికలకు 1326 పోలింగ్ కేంద్రాలు, రెండో విడతలో జరిగే ఎన్నికలకు 1412 పోలింగ్ కేంద్రాలున్నాయని, వీటికి ప్రిసైడింగ్, ఓపిఓలను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. ప్రతి విడతలో జరిగే గ్రామపంచాయతీ ఎన్నికలకు 20% అదనంగా సిబ్బందిని అందుబాటులో ఉంచడం జరిగిందని, సిబ్బందికి ఎన్నికల నిబంధనలపై పూర్తి స్థాయిలో శిక్షణలో ఇవ్వడం జరిగిందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఈసందర్భంగా తెలిపారు.

# ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్ కార్యక్రమం ద్వారా శారీరక దృఢత్వంపై అవగాహన కల్పించటాన్ని అభినందించిన పీఎం

న్యూఢిల్లీ, డిసెంబర్ 2:ఇవాళ 128వ ఎపిసోడ్ మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. "యువత పాల్గొనే ప్రాచుర్యం పొందిన ఎన్నో క్రీడలున్నాయి. ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్ కార్యక్రమంలో చాలామంది పాల్గొంటున్నారు. ఇవన్నీ శారీరక దృఢత్వాన్ని ప్రోత్సహించే మార్గాలు" అని అన్నారు.

యాదృచ్ఛికంగా, ఈ ఆదివారం దేశవ్యాప్తంగా 51వ ఎడిషన్ సైక్లింగ్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏథెన్స్ 2004 ఒలింపిక్స్ రజత పతక విజేత, క్రీడామంత్రి రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్ జైపూర్‌లో ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించారు.

మంచి ఆరోగ్యం, సంక్షేమ సంస్కృతిని ముందుకు తీసుకెళ్లటంలో దేశాన్ని ప్రోత్సహిస్తున్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీని కల్నల్ రాథోడ్ అభినందించారు.

ఇవాళ ఉదయం జైపూర్‌లో అమర జవాన్ జ్యోతి వద్ద జరిగిన సండేస్ ఆన్ సైకిల్ కార్యక్రమంలో "ప్రపంచవ్యాప్తంగా, దేశ ప్రజల ఆరోగ్యం, సంక్షేమం పట్ల ఉత్తేకరమైన పిలుపునిచ్చే ప్రధానమంత్రులు చాలా తక్కువ మంది ఉంటారు. ఫిట్ ఇండియా గురించి శ్రీ నరేంద్ర మోదీ చాలాసార్లు మాట్లాడారు" అని కల్నల్ రాథోడ్ అన్నారు.

''ఊ బ కా య ా న్ని తగ్గించేందుకు అంకితభావంతో నూనె వాడకాన్ని తగ్గించటం నుంచి చిరు ధాన్యాలను (శ్రీ అన్న) తీసుకోవటం వరకు, ఆరోగ్యంగా ఉండేందుకు యోగా, సైక్లింగ్, రన్నింగ్ లేదా ఇతర విధానాలను ఎంచుకోవాలని గౌరవ ప్రధానమంత్రి ఎల్లప్పుడూ చెబుతూనే ఉన్నారు. సండేస్ ఆన్ సైకిల్ ద్వారా దేశంలో ఏర్పడిన ఈ ఉద్యమమే ఇందుకు స్పష్టమైన ఉదాహరణ. ఇవాళ జైపూర్‌లో దాదాపు 1,000 మంది పిల్లలు ఈ కార్యక్రమంలో పాల్గొనగా, వారికి సైకిళ్లను అందుబాటులో ఉంచాం" అని కల్నల్ తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత వ్యక్తిగత విభాగంలో రజత పతకం సాధించిన మొదటి భారతీయుడిగా కల్నల్ రాథోడ్ గుర్తింపు పొందారు.

దేశవ్యాప్తంగా నవంబర్ 30న జరిగిన ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్ కార్యక్రమంలో జర్నలిస్టులు తమ రాష్ట్రాలు, ప్రాంతాల నుంచి పాల్గొన్నారు.

రాజస్థాన్‌లో జరుగుతున్న ఖేలో ఇండియా యూనివర్సిటీ క్రీడల సందర్భంగా జైపూర్‌లోని సవాయ్ మాన్ సింగ్ స్టేడియంలో ప్రత్యేక ఫిట్ ఇండియా జోన్‌ను ఏర్పాటు చేశారు. ఇది సందర్శకులకు శక్తిమంతమైన, ఆకర్షణీయమైన, పరస్పరం చర్చలతో కూడిన అనుభూతి కలిగేలా కీలకమైన ఫిట్‌నెస్ అంశాలను ప్రత్యేక జోన్‌లో పొందుపరిచారు.

ఈ జోన్లో మూడు ప్రధాన అంశాలున్నాయి. ఉత్తేజకరమైన బహుమతులతో జుంబా, రోప్ స్కిప్పింగ్ వంటి హై-ఎనర్జీ ఫిట్‌నెస్ ఛాలెంజ్ జోన్, ప్రత్యేక సైక్లింగ్ జోన్, అభినవ్ బింద్రా టార్గెట్ ప్రదర్శనల్లో భాగంగా శారీరక, మానసిక దృఢత్వ అంచనాలున్నాయి.

కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా శాఖ మంత్రి డాక్టర్ మన్‌సుఖ్ మాండవీయ మార్గదర్శకత్వంలో డిసెంబర్ 2024లో ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

"ఫిట్‌నెస్ కా డోస్, ఆదా ఘంటా రోజ్, స్థూలకాయంపై పోరాటం'' వంటి గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ లక్ష్యాలను బలోపేతం చేసేందుకు ఇప్పుడు ఈ కార్యక్రమాన్ని వారానికోసారి నిర్వహిస్తున్నారు.

సండేస్ ఆన్ సైకిల్ కార్యక్రమం ఇవాళ నిజమైన ప్రజా ఉద్యమంలా మారింది. దేశవ్యాప్తంగా సాధారణ ప్రజలు ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు.

దేశంలో 4,000లకు పైగా నమో ఫిట్ ఇండియా సైక్లింగ్ క్లబ్బులు లక్షలాది మంది ప్రజలను ప్రతివారం సైక్లింగ్ కార్యక్రమంలో పాల్గొనేలా చేస్తూ, ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్త సామాజిక-ఆధారిత ఫిట్‌నెస్ విప్లవంగా మారుస్తున్నారు. ఈ క్లబ్బులు ఫిట్ ఇండియా కార్యక్రమాన్ని ప్రతి వారం నిర్వహిస్తున్నాయి.

ఇండియా స్పోర్ట్స్ అథారిటీ (ఎస్ఏఐ) పరిధిలోని ఎస్ఏఐ శిక్షణ కేంద్రాలైన (ఎస్‌టీసీలు) అస్సాంలోని కోక్రాఝర్, పంజాబ్‌లోని జగత్‌పూర్, బాదల్, మణిపూర్‌లోని ఉట్లౌ, లడఖ్‌లోని కార్గిల్, ఇతర కేంద్రాలతో పాటు దేశవ్యాప్తంగా ఎన్ఓసీ కార్యక్రమాలతో విస్తృతమైన ప్రాతినిధ్యాన్ని ప్రదర్శిస్తుంది. ప్రతి ఆదివారం దేశవ్యాప్తంగా ఉన్న 23 ఎస్ఏఐ నేషనల్ ఎక్సలెన్స్ సెంటర్లు (ఎన్‌సీఓఈలు) లతో పాటు భద్రక్, రఘూర్నగూడ, డెంకనాల్‌లోని ఖేలో ఇండియా కేంద్రాల్లోనూ ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

# గుడివాడలో జనసేన నిరసన

అమరావతి, డిసెంబర్ 2:గుడివాడలో టిడ్కో కాలనీ ఇంచార్జ్ జె.నిరంజన్ అనే వ్యక్తి జనసేన యువనేత బ్యానర్ చించివేశాడని జనసేన శ్రేణులు నిరసన చేపట్టారు. జై జనసేన జై జై జనసేన అంటూ..పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఉద్రిక్త వాతావరణ చోటు చేసుకోవడంతో ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని, ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, శ్రీనాథ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు. తరువాత నేతలు సర్దుబాటు చేసుకునే ప్రయత్నం చేసినట్టు సమాచారం.

# ఆన్‌లైన్‌లో దుర్గమ్మ ఆలయ సేవలు..

## -ఇక అందుబాటులో వెబ్‌సైట్..
## -నూతన సంస్కరణలకు ఈవో శ్రీకారం ..

అమరావతి, డిసెంబర్ 2: అమ్మలగన్నయమ్మ దుర్గమ్మను దర్శించుకొనే భక్తులకు దేవస్థానం అనేక సౌకర్యాలను కల్పిస్తోంది. రోజురోజుకు కనకదుర్గమ్మను దర్శించుకునేందుకు వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతుండడంతో పలు సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. త్వరత్వరగా భక్తులకు దర్శనం కల్పించేందుకు ఈవో శీనా నాయక్ ఆధ్వర్యంలో దేవస్థానం అనేక చర్యలు చేపట్టింది. ఇప్పటివరకు ఆర్జిత సేవలకు మాత్రమే పరిమితమైన ఆన్‌లైన్ సౌకర్యాన్ని మిగిలిన సేవలు పొందేలా మార్పు చేసింది. దీంతో ఇంటిదగ్గర నుంచే దుర్గమ్మ దర్శనం, వసతి, ప్రసాదాలు, పూజల సేవలన్నింటిని పొందే అవకాశం కల్పించింది.

వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ సేవలు దేశ వ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి దుర్గమ్మను దర్శించుకునేందుకు భక్తులు వేలాదిగా తరలివస్తున్నారు. వివిధ పనుల నిమిత్తం విజయవాడ వచ్చే భక్తులు సైతం దుర్గమ్మ దర్శనం కోసం ఆలయానికి చేరుకుంటున్నారు. భక్తుల రద్దీ నేపథ్యంలో దుర్గమ్మను దర్శించుకోలేక వెనుదిరగాల్సిన పరిస్థితులు కూడా ఇటీవల అధికంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో దూర ప్రాంత భక్తులు ముందస్తుగానే దుర్గమ్మ దర్శనం, ప్రసాదాలు, పూజలు, వసతి సౌకర్యాలను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకొనే సదుపాయాన్ని దేవస్థానం తీసుకువచ్చింది. ఈ సేవలు పొందేందుకు ఆలయ అధికారులు ప్రత్యేకంగా https://www.kanakadurgamma.org వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ వెబ్‌సైట్‌లో వెళ్లి భక్తులు వారికి కావాలసిన సేవలను ముందస్తుగానే బుక్ చేసుకొనే సదుపాయం కల్పించింది. ఆర్జిత సేవలు, దర్శనం, ప్రసాదాలు, వసతి సౌకర్యాలు అన్ని ముందస్తుగానే రిజర్వు చేసుకొనే సాఫీగా అమ్మవారిని దర్శించుకునే వెసలుబాటు కల్పించింది. ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకొనే భక్తులకు దేవస్థానం కూడా ప్రత్యేక క్యూ మార్గంలో త్వరగా దుర్గమ్మ దర్శనం పూర్తయ్యేలా ఏర్పాట్లు చేశారు.

వెబ్‌సైట్‌తో పాటు వాట్సప్ సేవలను కూడా శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం అందుబాటులోకి తీసుకువచ్చింది. ఏపీ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 9552300009 నెంబరుకు వాట్స ప్ పంపి కూడా పూజల వివరాలు తెలుసుకోవడంతోపాటు టికెట్లు, ప్రసాదాలు, వసతి సౌకర్యాలు బుకింగ్ కూడా చేసుకొనే సదుపాయం కల్పించింది. కనకదుర్గమ్మ వారిని భక్తుల చెంతకు మరింత చెరువ చేసే క్రమంలో అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ సులభతరంగా సేవలను దేవస్థానం అధికారులు అందుబాటులోకి తీసుకువచ్చారు. భక్తులు ఈ ఆన్‌లైన్ సేవలను వినియోగించుకోవాలని ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీను నాయక్ కోరారు.

# వాహనాల తనిఖీలు

ములుగు, డిసెంబర్ 2: స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని వాహనాల తనిఖీలు చేపట్టారు. ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లా సరిహద్దు గ్రామమైన వంటిమామిడ రాజీవ్ రహదారిపై ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్ట్ వద్ద హైదరాబాద్ నుండి కరీంనగర్ వైపు వెళ్తున్న ప్రతి వాహనాన్ని ఎస్ ఎస్ టి ఇన్చార్జ్ యాదగిరి ఆధ్వర్యంలో ఏఎస్ఐ సుభాష్, హెడ్ కానిస్టేబుల్ లింగారెడ్డి, మాలశ్రీ, వీడియో గ్రాఫర్ సురేష్ తో కలిసి ప్రతి వాహనాన్ని వీడియో తీస్తూ క్షుణ్ణంగా పరిశీలించి తనిఖీ చేస్తున్నారు.

# ఈ నెల 4న అండర్-16 క్రికెట్ జట్టు ఎంపిక : చాగంటి శ్రీనివాస్

హనుమకొండ, డిసెంబర్ 2 : గ్రామీణ జిల్లాల్లో క్రికెట్ ప్రోత్సహించే క్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకి చెందిన హనుమకొండ, వరంగల్, జనగాం, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ 6 జిల్లాల అండర్ 16 జిల్లా జట్లను ఎంపిక ఈనెల వంగాలపల్లిలోని వరంగల్ డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్ (డబ్ల్యూడీసీఏ) క్రికెట్ క్రీడా మైదానంలో ఈనెల 4న ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు వరంగల్ జిల్లా క్రికెట్ కార్యదర్శి చాగంటి శ్రీనివాస్ తెలిపారు. ఎంపికైన 6 జిల్లా జట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా వేదికగా ఈనెలలో ఇంట్రా డిస్ట్రిక్ట్ పోటీల్లో పాల్గొనవాల్సి ఉంటుందన్నారు.

ఈ పోటీల్లో ప్రతిభ కనపర్చిన ఉత్తమ క్రీడాకారులు ఉమ్మడి వరంగల్ జట్టుకు ఎంపిక చేయబడుతుందన్నారు. ఎంపికైన ఉమ్మడి జిల్లా జట్టు హెచ్‌సీఏ ఆధ్వర్యంలో జరిగే అంతర్ జిల్లా అండర్-16 పోటీల్లో పాల్గొనన్నట్లు, 2009 సెప్టెంబర్ 1 నుంచి 2011 ఆగస్టు 31 తేదీల మధ్య జన్మించిన ఆసక్తిగల ఔత్సాహిక క్రికెట్ క్రీడాకారులు మీసేవ జారీ చేసిన పుట్టినతేదీ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, సొంత క్రికెట్ కిట్‌లతో హాజరుకావాలని శ్రీనివాస్ తెలిపారు.

# పీజీఆర్ఎస్‌ను సీరియస్‌గా తీసుకోండి

## -గుంటూరు కలెక్టర్ తమీమ్ అన్సారియా

అమరావతి, డిసెంబర్ 2:పీజీఆర్ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక)లో ప్రజల సమస్యలను పరిష్కరించే విషయాన్ని సీరియస్ గా తీసుకోవాలని గుంటూరు కలెక్టర్ తమీమ్ అన్సారియాఅన్నారు. మంగళ సమస్య వచ్చే అవకాశం ఉండదని తెలిపారు. ముందస్తుగా అర్జీదారులకు నోటీస్ జారీ చేసి ప్రక్రియను నిబంధనలు మేరకు చేపట్టాలని అన్నారు. సూచించారు. బియ్యం కార్డుకు వచ్చే దరఖాస్తులు పౌర సరఫరాల శాఖ పర్యవేక్షణ చేయాలని అన్నారు.

ఈ సమావేశంలో జాయింట్



వారం తన కార్యాలయంలో రెవెన్యూ నోడల్‌అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. రెవెన్యూ సమస్యల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

అందిన ప్రతీ అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సమస్య పట్ల పూర్తి అవగాహనపొందాలన్నారు. పీ.జీ.ఆర్.ఎస్ నామమాత్రంగా నిర్వహించటం లేదని ప్రతి ఒక్కరూ గ్రహించాలని స్పష్టం చేశారు. ఎస్.ఎల్.ఏ కాల పరిధి దాటకుండా సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. అర్జీదారునితో మాట్లాడి సమస్య పరిష్కారంకు చర్యలు తీసుకోవాలని తద్వారా మరల

తహసిల్దార్ లు సోమవారం అందుకున్న అర్జీల పట్ల శుక్రవారం నాటికి స్పష్టమైన సమాచారం కలిగి ఉండాలని చెప్పారు. రెవెన్యూ సమస్యల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. బియ్యం కార్డు వంటి సేవా పరమైన అంశాలు వచ్చేటపు డు నేరుగా దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు సహకరించాలని

కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహా, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసరావు, డిప్యూటీ కలెక్టర్ లు గంగరాజు, లక్ష్మి కుమారి, శ్రీనివాస్, కలెక్టర్ కార్యాలయ విభాగాల పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 4న శ్రీ హరి చందనం కవితా సంపుటి ఆవిష్కరణ

హైదరాబాద్ డిసెంబర్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఈనెల 4న ప్రముఖ రచయిత నేతాజీ రచించిన శ్రీ హరిచంద్ర కవితా సంపుటి ఆవిష్కరణ సభ రవీంద్ర భారతి సమావేశం తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఎవరు గ్రీన్ యూత్ అసోసియేషన్, మానస ఆర్ట్స్ థియేటర్స్ ఆధ్వర్యంలో ఈనెల నాలుగో తేదీ గురువారం ఉదయం 10 గంటలకు జరుగుతుందని మానస ఆర్ట్స్ థియేటర్స్ అధ్యక్షులు బండారుపల్లి రామచంద్ర రావు తెలిపారు

## బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ కల్పించే బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి

### - బీసీ ఉద్యోగుల సంఘం
### నల్లగొండ జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేశ్

నల్లగొండ, డిసెంబర్ 02 : ఈ శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లోనే బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్ కల్పించే బిల్లును ప్రవేశ పెట్టాలని బీసీ ఉద్యోగుల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేశ్ కేంద్రాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం బీసీ సంక్షేమ శాఖలో బీసీ ఉద్యోగుల సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ఉద్యోగాల్లో బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలన్నారు. 30 ఏళ్లు పని చేసినా బీసీ ఉద్యోగులు ఎలాంటి ప్రమోషన్ లేకుండానే ఉద్యోగ విరమణ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని కోరారు. మండల్ కమిషన్, పార్లమెంట్ కమిటీ చైర్మన్ నాచియప్పన్ కమిటీ బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫారసు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించడానికి చట్ట పరమైన, రాజ్యాంగ పరమైన, న్యాయ పరమైన అడ్డంకులు అవరోధాలు లేవన్నారు. బీసీల ఎదుగుదలకు క్రిమిలేయర్ గొడ్డలిపెట్టు అన్నారు. బీసీలకు క్రిమిలేయర్ ఎత్తివేయాలన్నారు. త్వరలో అన్ని శాఖల్లో సభ్యత్వ నమోదు చేపడతామన్నారు. ప్రతి బీసీ ఉద్యోగి సంఘంలో సభ్యత్వం తీసుకోవాలని కోరారు.

# గుండెపోటుతో ఒకరు మృతి

## -మృతుడి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయం



చెన్నారావుపేట,డిసెంబర్ 2: మండల కేంద్రంలోని కాలనీకి చెందిన మీస నర్సయ్య గుండెపోటుతో మృతిచెందారు. ఈ విషయాన్ని స్థానిక పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న బీఆర్ఎస్ మండల పార్టీ అధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్య రెడ్డి, మాజీ జడ్పీటీసీ జున్నుతుల రాంరెడ్డి, మాజీ సర్పంచ్ కుండే మల్లయ్యలతో కలిసి ఇవాళ నర్సయ్య పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు అంత్యక్రియల నిమిత్తం కృష్ణ చైతన్యరెడ్డి నర్సయ్య కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎన్నికల ఇంచార్జి జున్నుతుల మహేందర్ రెడ, మండల పార్టీ ఉపాధ్యక్షులు కుసుమ నరేందర్, మండల కార్యదర్శి సాధు నర్సింగరావు, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నర్మెట సాంబయ్య, నాయకులు పసునూరి యాకోబు, పందిర్ల రాజేందర్, సింగిరెడ్డి అనిల్, సాధు రాజు, ఆకులపల్లి సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

## అమరావతిలో రెండో విడత ల్యాండ్ పూలింగ్‌కు సిద్ధమైంది ప్రభుత్వం

### -ఏడు గ్రామాల్లోని 16,666.57 ఎకరాల ల్యాండ్ పూలింగ్ నోటిఫికేషన్ ఇస్తూ ఉత్తర్వులు జారీ

అమరావతి 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఏపీ రాజధాని అమరావతిలో రెండో విడత ల్యాండ్ పూలింగ్‌కు కూటమి ప్రభుత్వం సిద్ధమైంది. రాజధాని ప్రాంతంలోని ఏడు గ్రామాల్లోని 16,666.57 ఎకరాల ల్యాండ్ పూలింగ్ నోటిఫికేషన్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఈ ఉత్తర్వుల ప్రకారం పల్నాడు, గుంటూరు జిల్లాల్లో ల్యాండ్ పూలింగ్ చేయనుంది. అమరావతి మండలంలోని వైకుంఠపురంలో, పెద్దమద్దూరు, ఎండ్రాయి కర్లపూడి, లెమల్లె గ్రామాల్లోని 7465 ఎకరాలను సమీకరించనున్నారు.

# కర్నూలు బ్లడ్ బ్యాంక్ బెస్ట్

## -ఏడాదిలో 11,531 యూనిట్ల రక్తం సేకరణ.

అమరావతి, డిసెంబర్ 2:కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల (జీజీహెచ్) బ్లడ్ బ్యాంక్ రాష్ట్రవ్యాప్తంగా అత్యధికంగా రక్త యూనిట్లు సేకరించిన కేంద్రంగా నిలిచి స్టేట్ ఫస్ట్ అవార్డును అందుకుంది. బ్లడ్ కలెక్షన్, సేవల నాణ్యత, అత్యవసర సమయాల్లో స్పందన, సమర్థవంతమైన సిబ్బంది వనితీరు వంటి ప్రమాణాలను పరిగణనలోకి తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డును ప్రకటించింది. ఈ సందర్భంగా ఆసుపత్రి అడిషనల్ డిఎంఈ, సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, "ఒకే సంవత్సరం వ్యవధిలో 11,531 బ్లడ్ యూనిట్లు సేకరించడం అనేది రాష్ట్రంలోనే అత్యధికం. ఇది మా బ్లడ్ బ్యాంక్ వైద్యులు, సిబ్బంది, స్వచ్ఛంద దాతల సమిష్టి కృషి ఫలితం. ఈ గుర్తింపు కర్నూలు జీజీహెచ్ సేవల ప్రమాణాలను మరింత బలోపేతం చేస్తుంది'' అని అన్నారు.

విజయవాడలో ఘన సత్కారం

డిసెంబరు 1న విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో జీజీహెచ్ బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు వేదికపైకి వెళ్లి అవార్డును అందుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శాఖ అధికారులు ప్రత్యేకంగా ప్రశంసలు తెలిపినట్లు సమాచారం.

సిబ్బందికి ప్రత్యేక అభినందనలు

అవార్డు నేపథ్యంపై స్పందించిన డా. వెంకటేశ్వర్లు "బ్లడ్ బ్యాంక్ వైద్యులు డాక్టర్ సుదీర్, డాక్టర్ రసూల్, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ రంగస్వామి మరియు ఇతర సిబ్బంది అత్యుత్తమ నిబద్ధతతో పనిచేశారు. వారందరి కృషిని ఈ అవార్డు గుర్తించింది" అని పేర్కొన్నారు.

సేవల విస్తరణకు అవకాశాలు

ఈ గుర్తింపుతో జీజీహెచ్ బ్లడ్ బ్యాంక్‌కు రాష్ట్రస్థాయి ప్రోత్సాహం లభించడమే కాకుండా, భవిష్యత్‌లో మరిన్ని శిక్షణా కార్యక్రమాలు, సదుపాయాల మెరుగుదలకు అవకాశాలు పెరిగే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు.

# నామినేషన్ ప్రక్రియలో పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

## -సూర్యాపేట కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, డిసెంబర్ 02 : నామినేషన్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రిటర్నింగ్ అధికారులను సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. అనంతగిరి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అనంతగిరి, కిష్టపురం, అమీనాబాద్, కోదాడ మండలం గుడిబండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గుడిబండ, అద్దూర్, తొగర్రాయి, అల్వాలపురం సర్పంచులకు, వార్డు సభ్యుల ఎన్నిక కోసం ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని, అనంతగిరి ఎంపీడీఓ కార్యాలయాన్ని మంగళవారం ఆయన సందర్శించారు.

నామినేషన్ కేంద్రాల్లో సాయంత్రం 5:00 గంటల తర్వాత నామినేషన్ వేయుటకు అభ్యర్థులు ఉంటే వారికి టోకెన్లు జారీ చేయాలన్నారు. అనంతగిరి ఎంపీడీఓ కార్యాలయంలో నామినేషన్ ఆన్‌లైన్ చేసే విధానాన్ని పరిశీలించారు. నామినేషన్లను స్వీకరించిన తర్వాత వెంటనే ఎలాంటి తప్పులు దొర్లకుండా టి పోల్ యాప్ లో అప్‌లోడ్ చేయాలన్నారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ సూర్యనారాయణ, తాసిల్దార్లు హిమబిందు, వాజీద్ అలీ, ఎంపీడీఓలు హరిసింగ్, ఇజాక్ హుస్సేన్, ఎంపీఓ సుష్మ ఉన్నారు.

# ప్రగతికి పన్నులే పునాది

## -బకాయిలపై ఉదాసీనత తగదు

## -కర్నూలు కమిషనర్ పి.విశ్వనాథ్.



కర్నూలు, డిసెంబర్ 2: నగరాభివృద్ధికి పన్నులే ప్రధాన ఆధారమని, వాటిని రాబట్టడంలో ఉదాసీనత వైఖరి తగదని కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ స్పష్టం చేశారు. మంగళవారం నగరపాలక కార్యాలయంలో రెవెన్యూ విభాగ సిబ్బందితో పన్ను వసూళ్ల పురోగతిపై సమీక్ష నిర్వహించారు.

నగరపాలకకు రూ.93 కోట్ల ఆస్తి పన్నులు, 14.78 కోట్ల తాగునీటి కొళాయి చార్జీల బకాయిలు రావాల్సి ఉన్నాయని, అందులో మొండి బకాయిలే అధికంగా ఉండటం సరైన పద్ధతి కాదన్నారు. వెంటనే మొండి బకాయిదారులకు నోటిసులు జారీ చేయాలని, ఇప్పటికే జారీ చేసిఉంటే దుకాణాలను సీజ్ చేయాలని ఆదేశించారు. నగరం ప్రగతి పథంలో నడవాలంటే పన్నులే కీలకమని, ప్రజలే స్వచ్ఛందంగా పన్నులను చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. కార్యక్ర మంలో ఆర్ఓలు జునైద్, స్వర్ణలత, వాజిద్, ఆర్ఐలు, పాల్గొన్నారు.

# ఉద్యోగుల పాత్ర కీలకం..

## -సమాచార మంత్రి కొలుసు పార్థసారథి

అమరావతి, డిసెంబర్ 2:స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాల సాధనకు చేస్తున్న ప్రయాణంలో ఉద్యోగులు అడుగులు కలిపి రాష్ట్ర సమగ్రాభివృద్ధిలో కీలక భాగస్వాములు కావాలని, ముఖ్యమంత్రి ఆకాంక్షల మేరకు ప్రజలకు సేవలందించాలని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి కోరారు. ఏపీ ఎన్‌జీజీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ నేతృత్వంలో పలువురు అసోసియేషన్ నాయకులు మంగళవారం తాడిగడప సమీపంలోని మంత్రివ క్యాంపు కార్యాలయంలో మంత్రి పార్థసారథిని మర్యాదపూర్వకంగా కలిశారు.



ఈ సందర్భంగా మంత్రి ఉద్యోగ సంఘ నాయకులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి విజన్ ఏ 2047(ఎతిబతినీని ఏ 2047) సాధన వైపు చేస్తున్న ప్రయాణంలో ఉద్యోగులు అడుగులు కలిపి సహకరించేందుకు ముందుండాల్సిన అవసర ముందన్నారు. కొన్నేళ్ల పాటు అభివృద్ధిలో గాడితప్పిన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి తన అపార అనుభవం, దార్శనికతతో అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్నారన్నారు.

వ్యవసాయ అనుబంధ రంగాలతో పాటు కీలకమైన పారిశ్రామిక, సేవా రంగాల్లో అభివృద్ధికి అహర్నిశలు కృషిచేస్తున్నారన్నారు. విశాఖ భాగస్వామ్య సదస్సు విజయవంతం కావడమే కాకుండా అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సులో రికార్డు స్థాయిలో పెట్టుబడులు సాధించినట్లు వివరించారు. ఈ పెట్టుబడుల ద్వారా మన యువతకు సుస్థిర ఉపాధి అవకాశాలతో పాటు అభివృద్ధి పరుగులు పెట్టనుందన్నారు. ఈ తరుణంలో అభివృద్ధి కార్యాచరణ అమల్లో ఉద్యోగులు సహకారం ఎంతో కీలకమన్నారు.

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ మరింత పారదర్శకతతో ప్రజలకు సేవలందించినప్పుడు అనుకున్న లక్ష్యాలను సాధించగలుగుతామన్నారు. ఉద్యోగ సమాచారం మాన పత్రికలో ప్రభుత్వ నిర్వహిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల కథనాలు ప్రచురించాలని కోరారు. ఉద్యోగుల సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని.. ఈ విషయంలో ఎలాంటి సందేహాలకు తావులేదన్నారు. ఉద్యోగులను ఏకతాటిపై నడిపిస్తూ నిబద్ధతతో సేవలందించేలా ఉద్యోగ సంఘ నేతలు కృషిచేయాలని మంత్రి కోరారు.

ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ మాట్లాడుతూ.. ఉద్యోగుల సంక్షేమం, హక్కుల కోసం ఎంత చిత్తశుద్ధితో పోరాడు తామో.. దేశంలో ఎక్కడాలేని విధంగా ఇక్కడి ఉద్యోగులు రాష్ట్ర అభివృద్ధిని కాంక్షిస్తూ పనిచేస్తు న్నారన్నారు. చంద్ర బాబు నాయుడువిజన్ ఉన్న నాయకుడి గా ప్రత్యేక గుర్తింపు ఉందని.. ఆయన సీఎం అయితే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందనే భావనతో ఉద్యోగులందరూ ఐక్యంగా మద్దతు పలికారన్నారు.

ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పథకాలు, కార్యక్రమాల అమలు ద్వారా 100 శాతంఫలితాలు సాధించేలా ఉద్యోగులు కృషిచేస్తున్నట్లు విద్యాసాగర్ పేర్కొన్నారు. ప్రభుత్వం కూడా ఉద్యోగుల ప్రయోజనాలపై ప్రత్యేకముగ దృష్టి సారించాలని కోరారు. ఉద్యోగుల హెల్త్ కార్డులపై ప్రభుత్వం చీఫ్ సెక్రటరీ ఆధ్వర్యంలో కమిటీని వేయటం హర్షదాయకమని రెండు నెలల్లోనే ఉద్యోగులు హెల్త్ కార్డులు అందరికీ అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించేలా ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.

వేతన సవరణ కమిటీ చైర్మన్‌ని నియమించాల్సిన అవసరం ఉందని మంత్రి దృష్టికి తీసుకుని వచ్చారు. ప్రభుత్వం వచ్చినాక ఉద్యోగులకు సంబంధించిన జిపిఎఫ్, ఎపిజిఎల్ఐ, సి పి ఎస్ కంట్రిభూషన్, గ్రూప్ ఇన్సూరెన్స్ తదితర చెల్లింపుల్లో మంచి పురోగతి ఉన్నప్పటికీ, పదవీ విరమణ చేసిన ఉద్యోగుల బకాయిలను ప్రత్యేక ప్రాతిపత్తితో క్లియర్ చేయాలని కోరారు.

మంత్రిని కలిసిన వారిలో ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డీవీ రమణ ఎన్‌టీఆర్ జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు డీఎస్ఎన్ రెడ్డి, సహాధ్యక్షులు వీవీ ప్రసాద్, డి.రమేష్, ఎం.రాజుబాబు, విజయవాడ నగరశాఖ కార్యవర్గ సభ్యులు సీవీఆర్ ప్రసాద్, ఎస్కే నజీరుద్దీన్, మధుసూధనరావు, కె.శివలీల ఉన్నారు.

# ఇ-సిగరెట్ల దొంగరవాణా ముఠా గుట్టు రట్టు చేసిన డీఆర్ఐ..

న్యూఢిల్లీ, డిసెంబర్ 2:ఎలక్ట్రానిక్ సిగరెట్ల దిగుమతిపై నిషేధం అమలవుతుండగా, ఆ సిగరెట్లను దొంగరవాణా చేస్తున్న ఓ ప్రధాన ముఠాను రెవిన్యూ ఇంటెలిజెన్స్ డైరెక్టరేట్ (డీఆర్ఐ) ట్యూటికోరిన్ రేవులో పట్టుకుంది. రూ.10.41 కోట్ల విలువైన ఇ-సిగరెట్లను ఈ సందర్భంగా స్వాధీనం చేసుకున్నారు. కేసుతో సంబంధం ఉన్న ముగ్గురిని అరెస్టు చేశారు.

ఒక ముఠా ఇ-సిగరెట్లను దొంగరవాణా చేస్తోందని నిర్దిష్ట రహస్య సమాచారం అందిన మీదట డీఆర్ఐ అధికారులు రంగంలోకి దిగారు. గొడుగులు తెప్పించుకునే పేరిట చైనా నుంచి ఇ-సిగరెట్ల కంటెయినర్‌ను ట్యూటికోరిన్ రేవు గుండా భారత్‌లోకి తరలిస్తున్నారన్న సమాచారంతో అధికారులు ఆ కంటెయినర్‌ను గత నెల 27న మార్గమధ్యంలో ఆపి పరీక్షించారు.

ఆ కంటెయినర్‌లో కొన్ని కార్టన్లలో చెప్పిన ప్రకారం గొడుగులు ఉన్నాయి. అయితే వాటి కింది భాగంలోని చాలా వరకు కంటెయినర్లలో ఇ-సిగరెట్లను దాచి ఉంచినట్లు గుర్తించారు. వేర్వేరు రుచుల ఇ-సిగరెట్లు 45,984 ఉన్నాయి. వాటి విలువ రూ.10.41 కోట్లు. వాటితో కలిపి రవాణా చేస్తున్న 4,300 గొడుగుల విలువ రూ.4.30 లక్షలు. సరకును కస్టమ్స్ చట్టం-1962 నిబంధనల ప్రకారం 2025 నవంబరు 27న స్వాధీనం చేసుకున్నారు.

# కాశీ తమిళ సంగమం 4.0 కోసం తమిళనాడు నుంచి బనారస్‌కు ఏడు ప్రత్యేక రైళ్లు నడుపుతున్న భారతీయ రైల్వే

న్యూఢిల్లీ, డిసెంబర్ 2:తమిళ ప్రాంతానికీ, ప్రాచీన ఆధ్యాత్మిక కేంద్రమైన కాశీకీ నడుమ సాంస్కృతిక బంధాన్ని బలోపేతం చేసే కాశీ తమిళ సంగమం 4.0లో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనేందుకు వీలుగా.. కన్యాకుమారి, చెన్నై, కోయంబత్తూరు, బెనారస్ మధ్య ఏడు ప్రత్యేక రైళ్లను భారతీయ రైల్వే నడుపుతోంది. అంతరాయం లేకుండా- సౌకర్యవంతంగా సుదూర ప్రాంతాలకు ప్రయాణం, చాలా రోజులపాటు నిర్వహించనున్న ఈ సాంస్కృతిక సమ్మేళన కార్యక్రమానికి వచ్చే వారు సకాలంలో చేరుకునేలా చూసేందుకు ఈ ప్రత్యేక రైళ్లను నడిపిస్తున్నారు.

2025 నవంబరు 29న కన్యాకుమారి నుంచి బయలుదేరిన మొదటి రైలుతో ఈ సర్వీసులు ప్రారంభమయ్యాయి. దీని తరువాత ఈ రోజు చెన్నై నుంచి అదనపు ప్రత్యేక బయల్దేరి వెళ్లింది. డిసెంబరు 3న కోయంబత్తూరు నుంచి, డిసెంబరు 6న చెన్నై నుంచి, డిసెంబరు 7న కన్యాకుమారి నుంచి, డిసెంబరు 9న కోయంబత్తూరు నుంచి, డిసెంబరు 12న చెన్నై నుంచి సర్వీసులు ఉంటాయి. ఇలా ఓ ప్రణాళిక మేరకు రైళ్లను అందుబాటులో ఉంచుతున్నారు. తమిళనాడులోని ముఖ్య నగరాల నుంచి బెనారస్ వరకు మొత్తం ఏడు ప్రత్యేక రైళ్లు చక్కటి సమన్వయంతో, దశలవారీగా నడుస్తాయి.

సకాలంలో తిరుగు ప్రయాణాన్ని అందించేలా.. బనారస్ నుంచి భారతీయ రైల్వే ప్రత్యేక తిరుగు ప్రయాణ సర్వీసులను ఏర్పాటు చేసింది. డిసెంబరు 5న కన్యాకుమారికి, డిసెంబరు 7న చెన్నైకి, 9న కోయంబత్తూరుకు ఇవి బయల్దేరి వెళ్తాయి. అనంతరం డిసెంబరు 11న చెన్నైకి, డిసెంబరు 13న కన్యాకుమారికి, డిసెంబరు 15న కోయంబత్తూరుకు, డిసెంబరు 17న మళ్లీ చెన్నైకి అదనపు తిరుగు ప్రయాణ సర్వీసులు నడుస్తాయి.

తమిళనాడు - కాశీ మధ్య దీర్ఘకాల సాంస్కృతిక అనుబంధాన్ని కొనసాగించే కాశీ తమిళ సంగమం 4.0 ఈ రోజు నుంచి ప్రారంభమవుతోంది. "తమిళం నేర్చుకుందాం తమిళ కర్కాళం" ఇతివృత్తం ఈ యేడు కార్యక్రమానికి కేంద్ర బిందువుగా ఉంది. వారణాసిలోని పాఠశాలల్లో తమిళ అభ్యసన కార్యక్రమాలు, కాశీ ప్రాంతం విద్యార్థులకు తమిళనాడులో విద్యాయాత్రల ద్వారా.. ఇరు ప్రాంతాల మధ్య భాషా సాంస్కృతిక అనుబంధాన్ని ఈ కార్యక్రమం ప్రోత్సహిస్తోంది. తెన్‌కాశీ నుంచి కాశీకి అగస్త్య మహర్షి వాహన యాత్రకు ఇది ప్రతీక.

ఏక్ భారత్ - శ్రేష్టతా భారత్ సారాన్ని కాశీ తమిళ సంగమం 4.0 ప్రతిబింబిస్తుంది. ప్రజలు తమ స్వీయ సంస్కృతులతోపాటు.. ఇతర సంస్కృతుల ఔన్నత్యాన్నీ తెలుసుకుని, వాటిపై అవగాహన పెంపొందించుకునేలా ప్రోత్సహిస్తుంది. విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ఐఐటీ మద్రాసు, బనారస్ హిందూ విశ్వవిద్యాలయం ప్రధాన వైజ్ఞానిక భాగస్వాములుగా ఉన్నాయి. రైల్వే సహా పది మంత్రిత్వ శాఖల భాగస్వామ్యం, ఇరు ప్రాంతాల విద్యార్థులు, కళాకారులు, పరిశోధకులు, ఆధ్యాత్మికవేత్తలు, ఉపాధ్యాయులు, సాంస్కృతిక అభ్యాసకులను ఇది ఒక్కచోట చేరుస్తుంది. ఆలోచనలను, సాంస్కృతిక ఆచారాలను, సంప్రదాయ విజ్ఞాన ఆదాన ప్రదానాలకు మార్గం సుగమం చేస్తుంది.ఏడు ప్రత్యేక రైళ్లను నడపడం, కచ్చితమైన ప్రణాళికతో కూడిన- సాంస్కృతికంగా సుసంపన్నమైన ఈ యాత్రను సమన్వయం చేయడం ద్వారా... దేశంలోని వివిధ ప్రాంతాలను అనుసంధానించడంలో భారతీయ రైల్వే ప్రధాన పాత్ర పోషిస్తోంది. తమిళనాడు - కాశీ మధ్య ఉమ్మడి వారసత్వాన్ని బలోపేతం చేస్తోంది.

# ప్రధానమంత్రి శ్రీ మోదీ నాయకత్వంలో మరింత బలాన్ని పుంజుకుంది: శ్రీ రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ, డిసెంబర్ 2:"శాంతి, సద్భావన అనే మాటలను అర్థం చేసుకోని వారికి భారత్ సరైన జవాబు చెబుతుందనడానికి ఆపరేషన్ సిందూర్‌యే నిదర్శనము''ని రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ చేపడుతున్న చర్యలను సర్దార్ వల్లభాయ్ పటేల్ కనబరిచిన బలమైన ఇచ్ఛాశక్తి, నాయకత్వాలతో మంత్రి పోల్చారు. సర్దార్ పటేల్ సమస్యలను చర్చ ద్వారా పరిష్కరించడానికే ఎల్లవేళలా ప్రయత్నాలు చేశారు.. అయితే అవరమైనప్పుడు సాహసోపేతమైన దారిని కూడా ఎంచుకోవడానికి ఆయన ఎన్నడూ వెనుకాడలేదు.. ఉదాహరణకు భారత్‌తో హైదరాబాద్ విలీనాన్నే తీసుకోవచ్చు అని మంత్రి అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని స్మరించుకోవడానికి యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మేరా యువ (ఎంవై) భారత్ ఏర్పాటు చేసిన 'యూనిటీ మార్చ్'లో భాగంగా గుజరాత్‌లోని వడోదరలో సర్దార్ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రక్షణ మంత్రి ప్రసంగించారు.

ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతం చేసినందుకు సాయుధ దళాల సాహసాన్నీ, అంకిత భావాన్నీ రక్షణ మంత్రి ప్రశంసించారు. భారతీయ సైనికుల శౌర్యాన్నీ, సామర్థ్యాన్నీ ప్రపంచం ప్రస్తుతం అంగీకరిస్తోందని ఆయన అన్నారు. ఈ ఆపరేషన్ "మనం శాంతిని ప్రేమించే దేశమనీ, ఏ దేశాన్నీ ఎన్నడూ కవ్వించబోమనీ, అయితే రెచ్చగొట్టితే మాత్రం మనకేసి దురుద్దేశ్యతో చూసే వాళ్లని వదలిపెట్టే ప్రసక్తే లేద''న్న స్పష్టమైన సందేశాన్ని ఇచ్చిందని ఆయన అన్నారు.

దేశాన్ని ఏకం చేయడంలో సర్దార్ పటేల్ ఒక ముఖ్య పాత్రను పోషించారని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ వర్ణించారు. సర్దార్ పటేల్ కన్న 'ఒకే భారత్, అత్యుత్తమ భారత్' కల.. ప్రధానమంత్రి శ్రీ మోదీ నాయకత్వంలో మరింత బలాన్ని పుంజుకుందని రక్షణ మంత్రి అన్నారు. 370వ అధికరణం రద్దు సంగతిని ఆయన ప్రస్తావిస్తూ, ఈ నిర్ణయం దేశ ప్రధాన స్రవంతిలో జమ్మూ, కాశ్మీర్ కలిసేటట్లుగా చేసిందని తెలిపారు.

సర్దార్ పటేల్ చూపిన మార్గాన్ని ప్రభుత్వం అనుసరిస్తోందని రక్షణ మంత్రి ఉద్ఘాటించారు. దీని ఫలితంగా ఒకప్పుడు సందేహాలు చుట్టుముట్టి ఉండే భారత్, ప్రస్తుతం ప్రపంచ దేశాలతో తన సొంత షరతులపై సంభాషిస్తోందని ఆయన అన్నారు. ఇదివరకటిలా కాకుండా, ప్రస్తుతం అంతర్జాతీయ వేదికల్లో భారత్ చెబుతున్న దానిని ప్రపంచం వింటోందని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. "ఒక ప్రధాన ఆర్థిక, వ్యూహాత్మక శక్తిగా మారే దిశగా భారత్ పయనిస్తోంది. సర్దార్ పటేల్ అందించిన అపార సేవే దీనికి కారణం" అని కూడా ఆయన అన్నారు.

ప్రభుత్వం అధికారాన్ని స్వీకరించిన నాటి నుంచీ దేశ ప్రయోజనాలను కాపాడటానికి తిరుగులేని సంకల్పంతో ఉందని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. 2014కు ముందు ప్రపంచంలో భారత్ ఆర్థిక వ్యవస్థ 11వ స్థానంలో ఉందనీ, మరి ఇవాళ 4వ స్థానానికి చేరుకుందనీ, త్వరలో అగ్రగామి 3 ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా నిలబడడానికి సన్నద్ధం అవుతోందనీ ఆయన వివరించారు. ప్రభుత్వం రాజకీయ, భౌగోళిక ఏకతా మార్గంలో సర్దార్ పటేల్ ఊహించిన స్వతంత్ర దేశ వారసత్వాన్ని ముందుకు తీసుకుపోతూనే 'తక్కువ మంది మంత్రులతో, సాధ్యమైనంత విస్తృత స్థాయి పాలనను అందించే' లక్ష్యంతో పనిచేస్తోందని కూడా ఆయన అన్నారు.

రక్షణ రంగాన్ని ఆధునికీకరిస్తూ ఉండాలనీ ఆయుధాలనీ, యుద్ధ సామగ్రినీ దేశీయంగానే ఉత్పత్తి చేసుకోవాలనీ సర్దార్ పటేల్ స్పష్టం చేశారనీ, దేశ భద్రత విషయంలో ఆయన దార్శనికతను ప్రభుత్వం ముందుకు తీసుకుపోతోందనీ రక్షణ మంత్రి చెప్పారు. "ప్రస్తుతం, 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమాన్ని అమలు చేస్తున్న కారణంగా, మనం రక్షణ రంగ ఉత్పాదనలో స్వయం సమృద్ధిని సాధించుకొంటున్నాం. సైనిక పరికరాలను మిత్ర దేశాలకు ఎగుమతి చేస్తున్నాం. మన రక్షణ ఎగుమతులు గత 11 ఏళ్లలో 34 రెట్లు పెరిగాయి. 2029 కల్లా రూ.3 లక్షల కోట్ల విలువైన రక్షణ ఉత్పాదనతో పాటు రూ.50,000 కోట్ల విలువైన రక్షణ ఎగుమతులను సాధించాలన్నదే మన లక్ష్యం" అని ఆయన వెల్లడించారు.

సర్దార్ పటేల్ జీవితం పవిత్రతకీ, నిజాయతీకీ సంకేతంగా నిలిచిందని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఈ ఉన్నత ఆదర్శాల నుంచి ప్రభుత్వం స్ఫూర్తిని పొంది రాజ్యాంగ (130వ సవరణ) బిల్లు-2025కు పార్లమెంటు ఆమోదాన్ని పొందాలని లక్ష్యంగా పెట్టుకుందనీ, దీనికి గాను అత్యున్నత పదవుల్లో ఉండే వారు అవినీతికి వ్యతిరేకంగా నైతిక నిష్ఠతో నడుచుకోవలసి ఉంటుందన్నారు. "దీనికి అర్థం.. పదవిలో ఉన్న ఏ వ్యక్తిని అయినా ఏదయినా తీవ్ర అభియోగంతో అరెస్టు చేసి 30 రోజుల లోపల జామీనును మంజూరు చేయకపోయిట్లయితే, ఆ వ్యక్తి తన పదవి నుంచి స్వతస్సిద్ధంగా వదులుకోవాల్సివస్తుంది.." అని ఆయన అన్నారు.

దేశ ఏకతనీ, అఖండతనీ, సార్వభౌమత్వాన్నీ పరిరక్షించే బాధ్యతను సర్దార్ పటేల్ భావి తరాల వారికి అప్పగించారని రక్షణ మంత్రి చెబుతూ, అభివృద్ధి చెందిన భారతదేశం కలను పండించుకోవడానికి పాటుపడాల్సిందిగా యువతకు విజ్ఞప్తి చేశారు. "దేశాన్నీ, సమాజాన్నీ ఒక్కటిగా ఉంచడం మన బాధ్యతే. మనం సర్దార్ పటేల్ బోధించిన విలువలను పూర్తి అంకితభావంతో, పవిత్రతతో అలవరచుకోవడం ఒక్కటే కాకుండా, ఈ విషయంలో భావి తరాల వారిని కూడా సంసిద్ధులను చేస్తామని తప్పక ప్రతిజ్ఞ చేయాలి. ఇది సర్దార్ పటేల్ వారసత్వానికి సిసలైన నివాళి కాగలదు" అని ఆయన అన్నారు.

# చెంగిచెర్ల- బొల్లి గూడెం కాలనీల మున్నూరు కాపుల ఆత్మీయ సమ్మేళనం

మేడ్చల్ డిసెంబర్ 2 (ఎక్స్‌ప్రెస్ న్యూస్ );మేడ్చల్ జిల్లా బోడుప్పల్ మున్సిపల్ పరిధిలోని చెంగిచెర్ల- బొల్లి గూడెం కాలనీలకు చెందిన మున్నూరు కాపు (పటేల్స్) ల ఆత్మీయ సమ్మేళనం నేడు జరిగింది. ఈ సమావేశానికి చెంగిచెర్ల బొల్లిగూడెం కాలనిలకు చెందినా సుమారు 100 మంది పైగా మున్నూరు కాపులు హాజరైనారు. ఈ సమావేశంలో నూతన సంఘం ఏర్పాటు భవిష్యత్తులో రాజకీయంగా మున్నూరు కాపుల పాత్ర, బవిషత్ ప్రణాళిక పై చర్చించారు త్వరలో మరో సమావేశాన్ని నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవాలని ప్రతినిధులు తెలిపారు.

# జాతీయ రహదారులపై టెలికాం ఆధారిత భద్రతా హెచ్చరిక వ్యవస్థ అమలుకు రిలయన్స్ జియోతో ఎన్‌హెచ్ఏఐ అవగాహన ఒప్పందం

న్యూఢిల్లీ, డిసెంబర్ 2:భద్రతను మెరుగుపరచడంతోపాటు జాతీయ రహదారులపై ఎలాంటి అవాంతరాలూ లేకుండా ప్రయాణ సదుపాయాన్ని అందించడం లక్ష్యంగా.. రిలయన్స్ జియోతో ఎన్‌హెచ్ఏఐ అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. దీనిద్వారా జాతీయ రహదారులపై టెలికాం ఆధారిత భద్రతా హెచ్చరిక వ్యవస్థను ప్రవేశపెట్టింది. ప్రస్తుత జియో 4జీ, 5జీ నెట్‌వర్కును ఉపయోగించి.. ప్రమాద అవకాశాలున్న ప్రాంతాలు, రోడ్లపై పశువులు ఎక్కువగా ఉండే ప్రదేశాలు, పొగమంచు ఆవరించి ఉన్న ప్రాంతాలు, అత్యవసర మళ్లింపుల వంటి ప్రదేశాలను సమీపించే సమయంలో ప్రయాణికులు మొబైల్ ఫోన్లలో ముందస్తు హెచ్చరికలను అందుకుంటారు.

జాతీయ రహదారిపై ప్రయాణించే వారికి సకాలంలో సమాచారాన్ని అందించడం ద్వారా రహదారి భద్రతను బలోపేతం చేయడం, అలాగే వేగాన్నీ, డ్రైవింగ్ విధానాన్నీ ముందుగానే సర్దుబాటు చేసుకోవడానికి వీలు కల్పించడం ఈ కార్యక్రమ లక్ష్యం. ప్రయాణికులకు ఎస్ఎంఎస్, వాట్సాప్, హై ప్రయారిటీ కాల్స్ ద్వారా హెచ్చరికలు అందుతాయి.

'రాజ్‌మార్గ యాత్ర' మొబైల్ యాప్, ఎమర్జెన్సీ హెల్ప్‌లైన్ నంబర్- 1033 సహా ఎన్‌హెచ్ఏఐ డిజిటల్ వేదికలతో దశలవారీగా ఈ వ్యవస్థను అనుసంధానిస్తారు.

జాతీయ రహదారులపై లేదా సమీపంలో ఉన్న జియో మొబైల్ వినియోగదారులందరికీ ఈ స్వయంచాలిత (ఆటోమేటెడ్) వ్యవస్థ సేవలందిస్తుంది. ప్రమాదకర ప్రాంతంలోకి ప్రవేశించడానికి ముందే.. జాతీయ రహదారి ప్రయాణికులకు ముందస్తు హెచ్చరికలను అందిస్తుంది. ఈ సాధనం ఇప్పటికే ఉన్న టెలికాం టవర్లను ఉపయోగించుకుంటుంది. రోడ్ల పక్కన మరే ఇతర అదనపు హార్డ్‌వేర్ లేకుండానే సత్వరమే అమర్చవచ్చు. దేశంలో 500 మిలియన్లకు పైగా వినియోగదారులకు సేవలందిస్తున్న జియో డిజిటల్ మౌలిక సదుపాయాలను ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం వినియోగించుకుంటుంది.

ఈ కార్యక్రమంపై స్పందిస్తూ.. "ప్రయాణికులకు సకాలంలో నమ్మదగిన సమాచారాన్ని అందించడంలో ఇదొక ముఖ్యమైన ముందడుగు. తద్వారా వారు ముందుగానే తెలివైన నిర్ణయాలు తీసుకోవడానికి, సురక్షితమైన డ్రైవింగ్ పద్ధతులను అవలంబించడానికి అవకాశం ఉంటుంది. జాతీయ రహదారిపై సాంకేతిక ఆధారిత రహదారి భద్రతా నిర్వహణలో ఇది సరికొత్త ప్రమాణాలను నిర్దేశిస్తుందని నేను కచ్చితంగా చెప్పగలను'' అని ఎన్‌హెచ్ఏఐ చైర్మన్ శ్రీ సంతోష్ కుమార్ యాదవ్ అన్నారు.

రిలయన్స్ జియో ప్రెసిడెంట్ శ్రీ జ్యోతీంద్ర ఠాకర్ మాట్లాడుతూ.. ఈ వ్యవస్థ జియో టెలికాం నెట్వర్క్ పరిధిని ఉపయోగించుకుని.. సకాలంలో భద్రతా హెచ్చరికలను అందించడానికి, అలాగే సురక్షితమైన, కచ్చితమైన సమాచారంతో కూడిన జాతీయ రహదారి ప్రయాణానికి దోహదపడుతుందన్నారు.

ఈ కార్యక్రమ తొలి ప్రయోగాత్మక అమలు.. ప్రమాద ప్రాంతాలను గుర్తించడం, ఎన్‌హెచ్ఏఐలోని కొన్ని ప్రాంతీయ కార్యాలయాల పరిధిలో నిర్దేశిత హెచ్చరికలను జారీ చేయడంలో దోహదపడుతుంది. వర్తించే అన్ని నియంత్రణా నిబంధనలు, డేటా రక్షణ అవసరాలకు ఇది పూర్తిగా అనుగుణంగా ఉంటుంది.

ఇతర టెలికాం సర్వీస్ ప్రొవైడర్లతో కూడా ఎన్‌హెచ్ఏఐ ఇలాంటి విధానాన్ని అనుసరిస్తుంది. బలమైన డిజిటల్ మౌలిక సదుపాయాలను రియల్ టైమ్ కమ్యూనికేషన్ సాధనాలతో కలపడం ద్వారా.. ప్రయాణికుల్లో విశేషంగా అవగాహన పెంపొందించేందుకు, నివారించదగిన రహదారి ప్రమాదలను తగ్గించేందుకు ఈ కార్యక్రమం సహాయ పడుతుంది.

# నిజాయితీ పరులను ఎన్నుకోవాలి..



జనగామ, డిసెంబర్ 2: స్థానిక సంస్థలకు జరుగుతున్న ఎన్నికల్లో నిజాయితీపరులైన ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తున్న వారిని ఎన్నుకోవడం ద్వారా గ్రామ అభివృద్ధి జరుగుతుందని మాజీ శాసనసభ్యులు, సీపీఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి అన్నారు.

ఈ రోజు సీపీఐ జిల్లా కార్యాలయం గబ్బెట గోపాల్ రెడ్డి భవన్లో జువారి రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజారెడ్డి మాట్లాడుతూ.. సిపిఐ కార్యకర్తలు ప్రజాసేవకు అంకితమై ఎలాంటి ప్రలోభాలు లొంగకుండా, ఎన్ని ఇబ్బందులు వచ్చినా పార్టీని వదలకుండా ప్రజాసేవ కాంక్షితమై పనిచేస్తున్న సీపీఐ అభ్యర్థులను సర్పంచులుగా, వార్డు మెంబర్లుగా మెజార్టీతో గెలిపించాలనీ కోరారు.

డబ్బులకు విలువనిస్తే ఐదు సంవత్సరాలు ఏమీ అడగకుండా ఉండే పరిస్థితి ఏర్పడుతుందని, మన ఓటు హక్కు విలువ తెలుసుకోవాలని, డబ్బు రాజకీయాలు కొందరికె ఉపయోగపడతాయని, చట్ట సభల్లో సామాన్యులకు అవకాశం లేకుండా చేస్తున్నాయని తెలుసుకొని ప్రజలంతా డబ్బు రాజకీయాలను వ్యతిరేకించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం మీ కొరకు పని చేస్తున్న సిపిఐ, వామపక్ష అభ్యర్థులతో పాటు నిజాయితీపరులను ఎన్నుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యురాలు పాతూరు సుగుణమ్మ, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శిలు ఆది సాయన్న, ఆకుల శ్రీనివాస్, జిల్లా నాయకులు జీడి ఎల్లయ్య, కావటి యాదగిరి, పాతూరు ప్రశాంత్, రావుల సదానందం, సోమయ్య , భువనగిరి కుమారస్వామి, మోతే శ్రీశైలం, సముద్రాల రాజు, చామకూర యాకూబ్, మాలోతు సీతారాం, గూగులోత్ సఖి, నాయక్, చెల్లోజు మల్లేశం, బంటు పాండు, ఎండి యూనస్, విజయ పండుగ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# దండక్రమ పారాయణాన్ని పూర్తి చేసిన వేదమూర్తి దేవవ్రత్ మహేశ్ రేఖేను అభినందించిన ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, డిసెంబర్ 2:శుక్ల యజుర్వేదంలోని మాధ్యందిని శాఖకు చెందిన 2,000 మంత్రాల దండక్రమ పారాయణాన్ని అంతరాయం లేకుండా 50 రోజుల్లో పూర్తి చేసిన వేదమూర్తి దేవవ్రత్ మహేశ్ రేఖేను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అభినందించారు. 19 ఏళ్ల వేదమూర్తి దేవవ్రత్ మహేశ్ రేఖే సాధించిన ఈ ఘనత భవిష్యత్ తరాలకు గుర్తుండిపోతుందన్నారు. పవిత్ర కాశీలో ఈ అసాధారణ కార్యక్రమం జరగటం, కాశీ ఎంపీగా తనకు ఎంతో ఆనందాన్నిచ్చిందని తెలిపారు. దేవవ్రత్ కుటుంబ సభ్యులకు, ఆయనకు మద్దతుగా నిలిచేందుకు దేశం నలుమూలల నుంచి వచ్చిన సాధువులు, యోగులు, పండితులు, సంస్థలకు వందనాలు తెలియజేశారు.

“19 ఏళ్ల యువకుడు వేదమూర్తి దేవవ్రత్ మహేశ్ రేఖే చేసిన ఈ పని రాబోయే తరాలకు గుర్తుండిపోతుంది!

శుక్ల యజుర్వేదంలోని మాధ్యందిని శాఖకు చెందిన 2,000 మంత్రాల దండక్రమ పారాయణాన్ని అంతరాయం లేకుండా 50 రోజుల్లో పూర్తి చేసినందుకు భారతీయ సంస్కృతిపై మక్కువ ఉన్న ప్రతి ఒక్కరూ గర్వపడుతున్నారు. ఇందులో ఎన్నో శ్లోకాలు, పవిత్ర పదాలను దోషాలు లేకుండా పఠిస్తారు. మన గురు పరంపర శ్రేష్టతను ఆయన మూర్తీభవింపజేశారు.

ఈ మహత్తర కార్యానికి వేదికైన పవిత్ర నగరం కాశీకి ఎంపీగా ఉన్నందుకు నాకు చాలా ఆనందంగా ఉంది. దేవవ్రత్ కుటుంబ సభ్యులకు, ఆయనకు మద్దతుగా నిలిచేందుకు దేశం నలుమూలల నుంచి వచ్చిన సాధువులు, యోగులు, పండితులు, సంస్థలకు నా ప్రణామాలు”

# త్వరలో జలప్రవేశం చేయనున్న బాలిస్టిక్ జలాంతర్గామి

## -2029 నాటికి నేవీలోకి నాలుగు రఫేల్ యుద్ధ విమానాలు: నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ కే త్రిపాఠి



న్యూఢిల్లీ డిసెంబర్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: స్వదేశీ పరిజ్ఞానంతో తయారీ అయిన అణ్వాయుధ సామర్థ్యం కలిగిన బాలిస్టిక్ జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిదమన్ ను త్వరలో జలప్రవేశం చేయనున్నట్లు నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ కే త్రిపాఠి తెలిపారు. ఇవాళ ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రాజెక్ట్ 75 ఇండియా కింద ఆరు అత్యాధునిక సబ్‌మెరైన్లను కొనుగోలు చేయనున్నట్లు చెప్పారు. త్వరలో కాంట్రాక్టు కుదరనున్నదన్నారు. 2029 నాటికి నేవీలోకి నాలుగు రఫేల్ యుద్ధ విమానాలు రానున్నట్లు చెప్పారు. గత ఏడాది నేవీ డే నుంచి ఇప్పటి వరకు ఓ సబ్‌మెరైన్‌తో పాటు నేవీ షిప్‌లను కమీషన్ చేసినట్లు ఆయన తెలిపారు. ఐఎన్ఎస్ ఉదయ్‌గిరిని తమకు చెందిన నేవీ డిజైన్ బ్యూరో డిజైన్ చేసినట్లు ఆయన వెల్లడించారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో మాక్రన్ తీరం వద్ద పాకిస్థాన్ నేవీని ఐఎన్ఎస్ ఉదయ్‌గిరి అడ్డుకున్నట్లు చెప్పారు.

# ఎన్నికలతో పోలీసుల మార్చ్ ఫాస్ట్..

## నేరాలు చేసి బాధపడొద్దు ఎస్సై ఇంద్రవెల్లి

ఇంద్రావెల్లి, డిసెంబర్ 2: పంచాయతీ ఎన్నికల దృష్ట్యా స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో మండలంలోని మండల కేంద్రంతో పాటు ఈశ్వర్ నగర్ ముత్నూర్, ధనురా భి తదితర జరుపుకోవాలని సూచించారు.

ఓటర్లకు ఎలాంటి ప్రలోభాలకు, భయం భ్రాంతులకు గురి చేయకుండా బలవంతత పెట్టి విడ్రాలు చేయించడం బలవంత పెట్టడం, డబ్బులకు ప్రలోభాలు పెట్టడం నేరమన్నారు.



గ్రామాల్లో మార్చ్ ఫాస్ట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై ఈ సాయన్న ఆధ్వర్యంలో వివిధ వీధుల్లో మార్చ్ ఫాస్ట్ చేస్తూ.. సర్పంచ్ ల ఎన్నికలు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో చూడాలన్నారు. అటువంటి ప్రలోభలకూ పాల్పడిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. నేరాలు చేసి బాధపడవద్దని, అలాగే పంచాయతీలలో ప్రభుత్వపరంగా నామినేషన్ చేసే హక్కు ఉందని ఇందులో లా అండ్ ఆర్డర్‌ను పాటిస్తూ శాంతియుత వాతావరణంలో ఎన్నికలను జరుపుకునేందుకు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా పలు రాజకీయ నాయకులు, సర్పంచ్ వార్డ్ మెంబర్ ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

# విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

నిజామాబాద్, డిసెంబర్ 2:నిజామాబాద్ జిల్లా రెంజల్ మండల కేంద్రంలో ఆయా పాఠశాలల విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. మండల స్థాయి ఇంగ్లీష్, ఒలంపియాడ్ అండ్ ఏడిక్వేట్ టెస్ట్ విద్యార్థులకు నిర్వహించడం జరిగింది.

ఈ టెస్ట్ లో రాణించిన విద్యార్థులకు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. టాలెంట్ టెస్ట్ పేపర్లను ఎంఈఓ కట్టా అంజనేయులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇంగ్లీష్ కోఆర్డినేటర్ కమ్మరున్నీసా బేగం, పిఆర్టియు మండల అధ్యక్ష, కార్యదర్శులు టి సోమలింగంగౌడ్, ఏనుగు కిషోర్ కుమార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జి శంకర్, ఉపాధ్యాయులు గులాం హైమద్ పాల్గొన్నారు.

# ఏడేళ్ల చిన్నారిపై హత్యాచారం..హత్య

## ఈ దారుణానికి ఒడిగొట్టినది బాలికకు వరుసకు పెద్ద నాన్న అయ్యే వ్యక్తే..

మంచిర్యాల డిసెంబర్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం నంబాల గ్రామంలో గత నెల 24వ తేదీన చిన్నారిపై హత్యాచారం చేసి బావిలో పడేసిన కేసును పోలీసులు చేధించారు. బాలికకు వరుసకు పెద్ద నాన్న అయ్యే వ్యక్తే ఈ దారుణానికి ఒడిగొట్టినట్లు తెలిసింది. ఈ మేరకు కేసు వివరాలను డీసీపీ భాస్కర్ మీడియాకు వెల్లడించారు. బావిలో బాలిక మృతదేహం లభ్యమవ్వడంతో కేసు కు సంబంధించిన వివరాల కోసం పలు కోణాల్లో దర్యాప్తు చేపట్టామని డీసీపీ తెలిపారు. ఈ క్రమంలో చిన్నారికి పెద్ద నాన్న అయ్యే శనిగారపు బాపు (52), ఉప్పారపు సతీశ్ (40) కదలికలపై అనుమానం వచ్చి విచారించగా.. తామే నేరాన్ని చేసినట్లు ఒప్పుకున్నారని పేర్కొన్నారు. ఇంటి దగ్గర ఆడుకుంటున్న బాలికకు కుర్‌కురే ప్యాకెట్ కొనిస్తామని ఆశ చూపి, సమీపంలోని పత్తి చేనులోకి తీసుకెళ్లి అత్యాచారం చేశామని.. ఎవరికైనా చెబుతుందేమోనని ఆమె గొంతు నులిమి చంపేశామని చెప్పినట్లు చెప్పారు. అనంతరం బావిలో పడేసినట్లు ఒప్పుకున్నారని వెల్లడించారు. నిందితులిద్దరినీ అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని తెలిపారు.

# ఈ నెల 9న లోక్‌సభలో ‘సర్’ పై చర్చ.. ప్రకటించిన కేంద్రం

న్యూ డిల్లీ డిసెంబర్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఓటర్ల జాబితా ‘ప్రత్యేక సమగ్ర సవరణ ‘సర్’ పై లోక్‌సభ లో చర్చించేందుకు అధికార పక్షం అంగీకరించింది. ఈ విషయాన్ని పార్లమెంట్ వ్యవహారాల శాఖ మంత్రి కిరెన్ రిజుజు మీడియాకు వెల్లడించారు. డిసెంబర్ 8న వందేమాతరం గీతంపై, డిసెంబర్ 9న ఎన్నికల సంస్కరణల పై లోక్‌సభలో చర్చ జరుగుతుందని ఆయన తెలిపారు.ఎన్నికల సంస్కరణలపై చర్చలో భాగంగానే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ‘సర్’ పై కూడా చర్చించనున్నారు. కాగా పార్లమెంటు శీతాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. తొలి రోజే ‘సర్’పై చర్చించాల్సిందేనని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ ఆందోళనల మధ్య సభ మంగళవారానికి వాయిదా పడింది. అటు రాజ్యసభలోనూ ఇదే అంశంపై చర్చకు విపక్షం పట్టుబట్టి చివరకు వాకౌట్ చేసింది. చర్చకు తాము విముఖం కాదని, అయితే కాలపరిమితిని నిర్దేశించాలనుకోవడం తగదని అధికారపక్షం పేర్కొంది.ఇవాళ రెండోరోజు సమావేశాల్లోనూ అదే పరిస్థితి తలెత్తడంతో స్పీకర్ ఓం బిర్లా అఖిలపక్ష సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఎట్టకేలకు అధికారపక్షం చర్చకు అంగీకరించింది. అయితే ప్రత్యేకంగా ‘సర్’పై కాకుండా ఎన్నికల సంస్కరణలు అనే విస్తృత అంశాన్ని సభ ముందు ఉంచనుంది.

# ఫ్యూచర్ సిటీ ఎవరిని అడిగి కడుతున్నారు

## -సిఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు

హైదరాబాద్ డిసెంబర్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డిపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మండిపడ్డారు. ఫ్యూచర్ సిటీకి నిధులు ఇవ్వకపోతే.. బిజెపిని భూస్థాపితం చేస్తామని రేవంత్ చేసిన వ్యాఖ్యలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ సమాజమే రేవంత్ రెడ్డి సర్కార్‌ను భూస్థాపితం చేస్తుందని అన్నారు. ఇప్పటివరకూ కేంద్రం ఏ సిటీకి నిధులు ఆపలేదని తెలిపారు. ఫ్యూచర్ సిటీ ఎవరిని అడిగి కడుతున్నారని ప్రశ్నించారు. ఇక నేషనల్ హెరాల్డ్ కేసు గురించి రామచందర్‌రావు మాట్లాడుతూ.. నేషనల్ హెరాల్డ్ భూముల లెక్కలు ఎవరికీ తెలియదని, సుప్రీం కోర్టు తీర్పు ద్వారానే ఈ కుంభకోణం వెలుగులోకి వచ్చిందని అన్నారు. డిజిటల్ ఇండియాలో అనేక మార్పులు జరుగుతాయని తెలిపారు. సంచార్ సాథీ కూడా డిజిటల్ ఇండియాలో భాగమే అని.. ఏ యాప్ తెచ్చినా అది ప్రజల సంక్షేమం కోసమే అని స్పష్టం చేశారు. కాంగ్రెస్.. బిజెపిపై తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు.

# కూరగాయల ధరలపై ఆరా

## –పారిశుధ్యంపై అసంతృప్తి

## –రైతు బజార్ లో మంత్రి నాదెండ్ల తనిఖీ

విజయవాడ డిసెంబర్ 2: ప్రజలకు నాణ్యమైన, సహేతుక ధరలతో ఉత్పత్తులు అందేలా చర్యలు తీసుకోవడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ఆహార, పౌరసరఫరాలు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన విజయవాడ పడమట రైతు బజార్ తనిఖీ చేసి, కూరగాయల ధరలను పరిశీలించారు.మంత్రి ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవుతూ వారి అభిప్రాయాలు, సమస్యలు తెలుసుకున్నారు. అనంతపురం నుంచి సాధారణంగా వస్తున్న గింజ రకం చిక్కుడుకాయలు, గోరుచిక్కుడు, టమాటా వంటి కూరగాయలు అందుబాటులో లేవని వినియోగదారులుతీసుకువచ్చారు.

# ఆరు నెలలైతే ప్రజలే రేవంత్‌ను ఫుట్ బాల్ ఆడుకుంటారు

## సీఎం ఫుట్ బాల్ ఆడటం కాదు. మంత్రులు ఆందరూ ఫుట్ బాల్ ఆడినా మాకు అభ్యంతరం లేదు

## –మండిపడ్డ మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్

హైదరాబాద్ డిసెంబర్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );సీఎం రెండు సంవత్సరాల పాలన సందర్భంగా మా ఉమ్మడి జిల్లాలో విజయోత్సవాల ప్రారంభ సభ నిర్వహించారు. మా పార్టీలో పదేళ్లు ఉండి వెళ్లిన వారు కూడా మా పదేళ్ల పాలనపై విమర్శలు చేస్తున్నారని మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు.మేం ప్రచారం చేసుకోలేదు..ఆరు నెలలైతే ప్రజలే రేవంత్‌ను ఫుట్ బాల్ ఆడుకుంటారు సీఎం ఫుట్ బాల్ ఆడటం కాదు. మంత్రులు ఆందరూ ఫుట్ బాల్ ఆడినా మాకు అభ్యంతరం లేదన్నారు.. హామీలు అమలు చేసి ఆటలు ఆడుకోండి.. హామీలు అమలు చేయకుండా ఎంత సేపు కేసీఆర్, కేటీఆర్‌లను తిట్టడమే పనా.. మంత్రులు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు.. మా పార్టీలో విజయోత్సవాల ప్రారంభ సభ నిర్వహించారు. చేసింది, చేయబ



పదేళ్లు ఉండి వెళ్లిన వారు కూడా మా పదేళ్ల పాలనపై విమర్శలు చేస్తున్నారని మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ.. సీఎం రెండు సంవత్సరాల పాలన సందర్భంగా మా ఉమ్మడి జిల్లాలో ోయేది సీఎం చెప్పుకోవాలి.. కానీ ఎప్పటి మాదిరిగానే కేసీఆర్‌ను తిట్టడాన్నే సీఎం పనిగా పెట్టుకున్నారు. మంచి పనులు చేయలేదు కనుకే సీఎం సభకు జనం రాలేదు. మంత్రి శ్రీహరి స్వయంగా సభకు జనం రాకపోవడం పట్ల ఆవేదనతో మాట్లాడారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏమీ చేయలేదని సీఎం పచ్చి అబద్ధాలు మాట్లాడారు.. కేసీఆర్ ఎంపీగా ఏం చేయలేదని పిచ్చి మాటలు మాట్లాడారు.

ఉమ్మడి పాలమూరు జిల్లాకు ఐదు జిల్లా కేంద్రాలు ఇచ్చింది కేసీఆర్ కాదా .. ఐదు మెడికల్ కాలేజీలు ఇచ్చింది కేసీఆర్ కాదా .. కల్వకుర్తి ,నెట్టెంపాడు పూర్తి చేసింది కేసీఆర్ కాదా .. అని ప్రశ్నల వర్షం కురిపించారు.

# గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు వెంటనే అమలు చేయాలి

## -గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పు పెడచెవిన పెడితే తాడో పేడో తేల్చుకుంటా.. ఎంపీ ఈటల



మేడ్చల్ మల్కాజిగిరి డిసెంబర్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు వెంటనే అమలు చేయాలనీ,గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పు పెడచెవిన పెడితే తాడో పేడో తేల్చుకుంటానని .. ఎంపీ ఈటల రాజేందర్ హెచ్చెరించారు. జవహర్ నగర్ డంప్ యార్డ్ ను బీజేపీ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒకనాడు జనాలు లేనప్పుడు డంపింగ్ యార్డ్ జవహర్ నగర్ లో ఏర్పాటు చేశారు. అప్పుడు 300 టన్నుల చెత్త వేస్తే ఇప్పుడు అది 10 వేల మెట్రిక్ టన్నులకు చేరుకుంది. దమ్మాయిగూడ జవహర్ నారపల్లి ఘట్కేసర్ వరకు ఉన్న ప్రజలు ఈ డంపింగ్ యార్డు వల్ల ఇబ్బంది పడుతున్నారన్నారు.. జనావాసాల మధ్య డంపింగ్ యార్డ్ కొనసాగడం దుర్మార్గం. బీజేపీ కొట్లాడడంతో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు జారీచేస్తే.. అప్పటి ప్రభుత్వం 2017 లో నగరం నాలుగు మూలలా చెత్త డంపింగ్ యార్డులు ఏర్పాటు చేస్తామని అఫిడవిట్ దాఖలు చేసింది కానీ చేయలేదు. 2021, 22, 25 మూడుసార్లు గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పు ఇచ్చిన కూడా ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుంది. చెత్త లారీలు కప్పు లేకుండా తిరగడం వల్ల ప్రజలమీద ఆ చెత్త పడుతుంది. ఇక్కడ నివసించే లక్షల మంది ప్రజలు ఇళ్లలో, ఫ్యాక్టరీలో పని చేసి బ్రతికే కడు పేద ప్రజలు. వారు కష్టపడి సంపాదించే ప్రతి పైసా హాస్పిటల్ కోసం ఖర్చు పెట్టాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేసారు. వాసనతో శ్వాసకోశ వ్యాధులు, కలుషిత నీటితో అనేక జబ్బులు వస్తున్నాయి. చివరికి పిల్లలు కూడా పుట్టడం లేదని ఇక్కడి ప్రజలు వాపోతున్నారు. ఇవేమీ పట్టించుకోకుండా.. ఈ ప్రభుత్వం పేద ప్రజల రక్తం తాగుతుందని విమర్శించారు.. ప్రజల జీవితాలతో చెలగాటమడుతుంది.నేను ఎంపీ అయ్యాక ప్రభుత్వానికి మొర పెట్టుకున్న కూడా పట్టించుకోవడం లేదు. నగరం నాలుగు మూలలా డంపింగ్ యార్డులు స్ప్రెడ్ చేయమని కోరాం అయినా వినడం లేదు.గ్రామస్థులు ఆక్సిడెంట్స్ తో ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ప్రజలు ఎవరైనా అడ్డుకుంటే డ్రైవర్లతో దాడులు చేయిస్తున్నారు. శంకర్ అనే యువకుడు మీద దాడి చేశారు. సమస్య పరిష్కారం చెయ్యకపోతే, గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు అమలు చేయకపోతే చూస్తూ బీజేపీ ఊరుకోదు అని హెచ్చరించారు. గతంలో ఇక్కడ ఎంపీ గా పనిచేసిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ముఖ్యమంత్రి అయ్యాడు, ఆయనకు ఇక్కడి ప్రజల బాధలు తెలుసు సమస్య పరిష్కరిస్తాం అనుకున్నాం అయినా పరిష్కారం కావడం లేదు. తీవ్రంగా హెచ్చరిక చేస్తున్నా..ఒకే దగ్గర చెత్త వేయవద్దు. ఇక్కడ ఉన్న గుండ్ల చెరువునుండి ఎదులాబాద్ చెరువు వరకు అన్ని చెరువులు కలుషితం అయ్యాయి. మూసీ కెమికల్ కంటే ఇది ప్రమాదకరం. భూగర్భ జలాలు కూడా విషపూరితం అయ్యాయి.ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేసారు. గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పు పెడచెవిన పెడితే తాడో పేడో తేల్చుకుంటా. పార్లమెంట్ సమావేశాల తర్వాత ఇక్కడి ప్రజలతో ఉద్యమ కార్యక్రమం మొదలు పెడతాం అని ఎంపీ ఈటల రాజేందర్ ప్రకటించారు.

# ఆర్థిక అక్షరాస్యతపై విద్యార్థులకు అవగాహన




మహబూబాబాద్, డిసెంబర్ 2:నెల్లికుదురు మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఈ రోజు ఆర్థిక అక్షరాస్యత పైన విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాప్రతినిధులు నవీన్ సాయి తదితరులు హాజరై తమ అమూల్యమైన సూచనలు, సలహాలు విద్యార్థులకు అందించారు.

బ్యాంకుకు సంబంధించిన సేవింగ్ ఖాతా తెరవడం, ఖాతాను వినియోగించడంతోపాటు ఈమధ్య జరుగుతున్న సైబర్ మోసాలను అరికట్టడంలో విద్యార్థుల పాత్రను వివరించారు.

ఈ కార్యక్రమం ఉద్దేశాన్ని ప్రిన్సిపల్ జి ఉపేందర్ రావు, వాణిజ్య శాస్త్ర ఉపాధ్యాయులు తుమ్మ సతీష్ వివరించారు. విద్యార్థులకు వివిధ అంశాల పైన వ్యాసరచన, బొమ్మలు గీయడం, ఉపన్యసించడం, బృంద కార్యకలాపాలు, క్విజ్ పోటీలను నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు.కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# "భారత్ యాత్ర ఢిల్లీ సే ఢిల్లీ తక్" పోస్టర్ ఆవిష్కరణ



హైదరాబాద్ డిసెంబర్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);భారత్ యాత్ర ఢిల్లీ సే ఢిల్లీ తక్"పోస్టర్ ఆవిష్కరణ హైదరాబాద్డిసెంబర్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);భారత వినియో గదారుల సమాఖ్య వినియోగదారుల అవగాహన భారత్ యాత్ర 2025ఢిల్లీ సే ఢిల్లీ తక్ ప్రత్యేక ఉన్నత స్థాయి సమావేశం హైదరాబాద్ లో జరిగింది .జాతీయ జిసి సభ్యురాలుడాక్టర్ హరిప్రియ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ సెల్వరాజ్ జీని ముఖ్య అతిథిగా మరియు గౌరవ అతిథులుగా హాజరైనారు. డాక్టర్ ఈ సందర్భంగా అమితా రాణి మామ్ లోక్ అదాలత్ సభ్యురాలు, తెలంగాణ మీడియేషన్ అండ్ ఆర్బిట్రేషన్ అసోసియేషన్ వ్యవస్థాపకురాలు మరియుసిఈఓ, డాక్టర్ అశ్విని అమరేశ్వర్ - వ్యవస్థాపక అధ్యక్షురాలు అసోసియేషన్ ఆఫ్ బిజినెస్ లీడర్స్ దేవకి తారా మామ్, జనరల్ సెక్రటరీ లతో కలిసి వినియోగదారుల అవగాహన భారత్ యాత్ర ఢిల్లీ సే ఢిల్లీతక్" పోస్టర్ డాక్టర్ సెల్వరాజ్ ఆవిష్కరించారు... వినియోగదారుల హక్కులనువిస్తృతంగా వ్యాప్తి చేయాల్సిన అవసరం ఉందని డాక్టర్ అమిత అన్నారు. సాధారణ సమాజంనుండి ఉన్నత సమాజానికి తిరిగి పొందే అవకాశం ఉందని, న్యాయ నిపుణుల ప్రాముఖ్యత మరియు వినియోగదారుల అవగాహనకు వారి సహకారం గురించి డాక్టర్ అశ్విని అమరేశ్వర్ మాట్లాడారు. మరింత ఎక్కువ మంది వినియోగదారు లఅవగాహన కోసం మంచి పరిజ్ఞానం కలిగిన బృందం ఏర్పడటం అవసరమని శ్రీమతి దేవకి తారాఅన్నారు. సీపీ చట్టం 2019 యొక్క అధికారం మరియు బాధ్యతల గురించి సెల్వరాజ్ జీవివరించారు. డాక్టర్ హరిప్రియ "కన్స్యూమర్ అవేర్నెస్ భారత్ యాత్ర ఢిల్లీ సేఢిల్లీ తక్" యొక్క ప్రాముఖ్యత గురించి కృతజ్ఞతతో మాట్లాడారు. మా జాతీయచైర్మన్ డాక్టర్ అనంత్ శర్మ జీ, జాతీయ అధ్యక్షురాలు ప్రీతి పాండ్యా జీ, మా గౌరవనీయ వైస్ చైర్మన్ డాక్టర్ అరుణ్ జీ, సీనియర్ నేషనల్ జిసి సభ్యులు రాష్ట్ర ఈసీ, రవీందర్ రెడ్డి మరియు సిసిఐ సభ్యులు పాల్గొన్నారు.

# చిప్పగిరి హైస్కూలు స్థితి గతిపై కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పరిశీలన

### మధ్యాహ్న భోజనంపై అసంతృప్తి
### జీరో డ్రాప్ ఔట్స్ పై ఫోకస్
### 100 శాతం ఫలితమే లక్ష్యం
### ఇక పదోతరగతికి.. 100 రోజుల ప్లాన్

కర్నూలు, డిసెంబర్ 2: : జిల్లాలో పదో తరగతి విద్యార్థుల డ్రాప్ అవుట్ శాతం ఎట్టి పరిసితుల్లోనూ జీరోకి తగ్గించాలని, 10వ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యం కావాలని కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం చిప్పగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కలెక్టర్ ఆకస్మికంగా వెళ్లి పాఠశాల కార్యకలాపాలు, విద్యార్థుల పరిస్థితి, సదుపాయాల స్థితి తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు.

# టీయూడబ్ల్యూజే మహాధర్నా కరపత్రాల ఆవిష్కరణ



రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 2:(నేటినిజం ప్రతినిధి): జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 3న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహా ధర్నా కరపత్రాలను వేములవాడ పట్టణంలో మంగళవారం టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు దండి సంతోష్ కుమార్,రాష్ట్ర లీగల్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు రేగుల దేవేందర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పుట్టపాక లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నూగురి మహేష్, జిల్లా జాయింట్ సెక్రెటరీ రాపల్లి శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రెటరీ దూలం సంపత్, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు మ్యాన శ్రీనివాస్, ఉల్లెందుల మల్లేశం, సయ్యద్ పాష, జర్నలిస్టులు గడిల ప్రవీణ్ కుమార్, ఏం. ఏ కలీం పాషా, గంప మహేష్, తోట అనిల్ కుమార్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దండి సంతోష్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులకు కొత్తగా అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలని ఆరోగ్య భీమా పథకాన్ని పునరుద్ధరించాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, వృత్తి కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.డిసెంబర్ 3న హైదరాబాద్ మసాబ్ ట్యాంక్‌లోని రాష్ట్ర సమాచార కమిషనర్ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు జరగనున్న మహా ధర్నాకు రాష్ట్ర, జాతీయ, జిల్లా, మండల నాయకులు తోడ్పడాలని, యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# నైపుణ్య విద్య, ఆకర్షణీయ వ్యక్తిత్వాలే ఉజ్వల భవిష్యత్తుకు పునాది

### - లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి, వ్యక్తిత్వ వికాస నిపుణులు




హైదరాబాద్, డిసెంబర్ 2:నైపుణ్యాలతో కూడిన విద్యతో పాటు ఆకర్షణీయమైన వ్యక్తిత్వం కలిగిన యువతకు ఆకాశమే హద్దని, ఉన్నత స్థాయికి చేర్చడానికి నిచ్చెన మెట్ల వలె ఉపయోగపడతాయని ప్రముఖ కాలమిస్టు, వ్యక్తిత్వ వికాస నిపుణులు లయన్: కెప్టెన్: డాక్టర్: బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. నేడు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ఆవరణలో నిర్వహిస్తున్న ఎన్‌సిసి సంయుక్త వార్షిక శిక్షణా శిబిరంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన జీవనశైలి అలవర్చుకున్న యువతకు గమ్యం చేరడం సులభం అవుతుందని అన్నారు.

ప్రతి ఒక్క యువతీయువకులు సద్గుణాలు, మంచి అలవాట్లను కలిగి ఉండాలని సూచించారు. డిజిటల్ యుగంలో సామాజిక మాధ్యమాలు మన ఏకాగ్రతను భంగపరిచడంతో యువ శక్తి నిర్వీర్యం అవుతున్నదని తెలిపారు. నిర్దిష్ట లక్ష్య సాధనకు క్రమశిక్షణతో కూడిన కృషి అవసరమని పేర్కొన్నారు. చదువుకు తగిలిన స్కిల్స్, అదనపు విద్యార్హతలు, సాధించిన విజయాలు, అందరి కన్న ఒక అడుగు ముందుకు వేయడం, సర్వోత్తమ వ్యక్తిత్వం లాంటి లక్షణాలు కలిగిన యువతకు ఆకర్షణీయమైన వేతనంతో కూడిన అవకాశాలు ఎదురు చూస్తున్నాయని తెలిపారు. సభాధ్యక్షత వహించిన క్యాంపు కమాండెంట్ కల్నల్ జయంత మాట్లాడుతూ విద్యకు పరిపూర్ణ ఆటిట్యూడ్ తోడైతే ఎలాంటి అవరోధాలు లేకుండా ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి కెప్టెన్: డాక్టర్: బుర్ర మధుసూదన్ రెడ్డిని కమాండింగ్ అధికారి కల్నల్ జయంత ప్రశంసాపత్రంతో సత్కరించారు. శిబిరంలో క్యాంపు డిప్యూటీ కమాండెంట్ కల్నల్ కృష్ణ, ఎన్‌సిసి అధికారి పి రాజు, సుబెదార్ మేజర్ సాగర్ సింగ్, హవల్దార్ సూర్యప్రకాశ్, ఏఎన్‌ఓలు మహేష్, శ్యామ్, సరిత, శ్రీకళలతో పాటు 500 మంది ఎన్‌సిసి కెడెట్లు హాజరు అయ్యారు.

# శావల్యాపురం జంక్షన్ లో ప్రతి రైలు ఆపాలి

### -ఎస్ ఆర్ బీ మెంబర్ రాధా

హైదరాబాద్, డిసెంబర్ 2: శావల్యాపురం జంక్షన్ లో ప్రతి రైలు ఆపాలని, ఆపించేలా చర్యలు తీసుకుంటామని పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డ్ మెంబర్ కొంకేరు రాధా తెలిపారు. నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు ఆదేశాల మేరకు శావల్యాపురం రైల్వే స్టేషన్ను ఈ రోజు రైల్వే బోర్డ్ మెంబర్ కొంకేరు రాధా సందర్శించారు.

స్థానిక తెలుగుదేశం నాయకులు, రైతు సంఘ నాయకులు రైల్వే బోర్డ్ మెంబర్‌ను కలసి వినతి పత్రం అందజేశారు. కరోనాకు ముందు అన్ని రైళ్లు ఇక్కడ ఆగేవని కరోనా తర్వాత రైళ్లు ఏవి సరిగ్గా ఆగక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పేరుకే జంక్షన్ అని రైళ్లను సరిగ్గా నిలుపుదల చేయడం లేదన్నారు.

ముఖ్యంగా తిరుపతి రైలును యధావిధిగా శావల్యాపురం స్టాప్ ఇవ్వాలని విన్నవించారు. దీనిపై స్పందించిన బోర్డ్ మెంబర్ కొంకేరు రాధా మాట్లాడుతూ ఇక్కడ ఉన్న సమస్యలను రైల్వే ఎండీ, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి బత్తుల వెంకటేశ్వర్లు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు బొల్లా పేరయ్య, రైతు సంఘం నాయకులు కెవిఆర్. మోహన్ చంద్, స్థానిక నాయకులు చౌదరి, నల్లమాటి వెంకటేష్, ఆలూరి చంద్రబాబు, చెరుకూరి బాలకృష్ణ, మహిళలు తదితర రైతులు పాల్గొన్నారు.

# కాశీ తమిళ సంగమం 4.0 కోసం తమిళనాడు నుంచి బనారస్‌కు ఏడు ప్రత్యేక రైళ్లు నడుపుతున్న భారతీయ రైల్వే

న్యూఢిల్లీ, డిసెంబర్ 2:తమిళ ప్రాంతానికీ, ప్రాచీన ఆధ్యాత్మిక కేంద్రమైన కాశీకీ నడుమ సాంస్కృతిక బంధాన్ని బలోపేతం చేసే కాశీ తమిళ సంగమం 4.0లో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనేందుకు వీలుగా.. కన్యాకుమారి, చెన్నై, కోయంబత్తూరు, బెనారస్ మధ్య ఏడు ప్రత్యేక రైళ్లను భారతీయ రైల్వే నడుపుతోంది. అంతరాయం లేకుండా- సౌకర్యవంతంగా సుదూర ప్రాంతాలకు ప్రయాణం, చాలా రోజులపాటు నిర్వహించనున్న ఈ సాంస్కృతిక సమ్మేళన కార్యక్రమానికి వచ్చే వారు సకాలంలో చేరుకునేలా చూసేందుకు ఈ ప్రత్యేక రైళ్లను నడిపిస్తున్నారు.

2025 నవంబరు 29న కన్యాకుమారి నుంచి బయలు దేరిన మొదటి రైలుతో ఈ సర్వీసులు ప్రారంభమయ్యాయి. దీని తరువాత ఈ రోజు చెన్నై నుంచి అదనపు ప్రత్యేక బయల్దేరి వెళ్లింది. డిసెంబరు 3న కోయంబత్తూరు నుంచి, డిసెంబరు 6న చెన్నై నుంచి, డిసెంబరు 7న కన్యాకుమారి నుంచి, డిసెంబరు 9న కోయంబత్తూరు నుంచి, డిసెంబరు 12న చెన్నై నుంచి సర్వీసులు ఉంటాయి. ఇలా ఓ ప్రణాళిక మేరకు రైళ్లను అందుబాటులో ఉంచుతున్నారు. తమిళనాడులోని ముఖ్య నగరాల నుంచి బెనారస్ వరకు మొత్తం ఏడు ప్రత్యేక రైళ్ల చక్కటి సమన్వయంతో, దశలవారీగా నడుస్తాయి.

సకాలంలో తిరుగు ప్రయాణాన్ని అందించేలా.. బనారస్ నుంచి భారతీయ రైల్వే ప్రత్యేక తిరుగు ప్రయాణ సర్వీసులను ఏర్పాటు చేసింది. డిసెంబరు 5న కన్యాకుమారికి, డిసెంబరు 7న చెన్నైకి, 9న కోయంబత్తూరుకు ఇవి బయల్దేరి వెళ్తాయి. అనంతరం డిసెంబరు 11న చెన్నైకి, డిసెంబరు 13న కన్యాకుమారికి, డిసెంబరు 15న కోయంబత్తూరుకు, డిసెంబరు 17న మళ్లీ చెన్నైకి అదనపు తిరుగు ప్రయాణ సర్వీసులు నడుస్తాయి.

తమిళనాడు - కాశీ మధ్య దీర్ఘకాల సాంస్కృతిక అనుబంధాన్ని కొనసాగించే కాశీ తమిళ సంగమం 4.0 ఈ రోజు నుంచి ప్రారంభమవుతోంది. "తమిళం నేర్చుకుందాం తమిళ కర్కాళం" ఇతివృత్తం ఈ యేడు కార్యక్రమానికి కేంద్ర బిందువుగా ఉంది. వారణాసిలోని పాఠశాలల్లో తమిళ అభ్యసన కార్యక్రమాలు, కాశీ ప్రాంతం విద్యార్థులకు తమిళనాడులో విద్యాయాత్రల ద్వారా.. ఇరు ప్రాంతాల మధ్య భాషా సాంస్కృతిక అనుబంధాన్ని ఈ కార్యక్రమం ప్రోత్సహిస్తోంది. తెన్‌కాశీ నుంచి కాశీకి అగస్త్య మహర్షి వాహన యాత్రకు ఇది ప్రతీక.

ఏక్ భారత్ శ్రేష్టతా భారత్ సారాన్ని కాశీ తమిళ సంగమం 4.0 ప్రతిబింబిస్తుంది. ప్రజలు తమ స్వీయ సంస్కృతులతోపాటు.. ఇతర సంస్కృతుల ఔన్నత్యాన్నీ తెలుసుకుని, వాటిపై అవగాహన పెంపొందించుకునేలా ప్రోత్సహిస్తుంది. విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ఐఐటీ మద్రాసు, బనారస్ హిందూ విశ్వవిద్యాలయం ప్రధాన వైజ్ఞానిక భాగస్వాములుగా ఉన్నాయి. రైల్వే సహా పది మంత్రిత్వ శాఖల భాగస్వామ్యం, ఇరు ప్రాంతాల విద్యార్థులు, కళాకారులు, పరిశోధకులు, ఆధ్యాత్మికవేత్తలు, ఉపాధ్యాయులు, సాంస్కృతిక అభ్యాసకులను ఇది ఒక్కచోట చేరుస్తుంది. ఆలోచనలను, సాంస్కృతిక ఆచారాలను, సంప్రదాయ విజ్ఞాన ఆదాన ప్రదానాలకు మార్గం సుగమం చేస్తుంది.

ఏడు ప్రత్యేక రైళ్లను నడపడం, కచ్చితమైన ప్రణాళికతో కూడిన- సాంస్కృతికంగా సుసంపన్నమైన ఈ యాత్రను సమన్వయం చేయడం ద్వారా... దేశంలోని వివిధ ప్రాంతాలను అనుసంధానించడంలో భారతీయ రైల్వే ప్రధాన పాత్ర పోషిస్తోంది. తమిళనాడు - కాశీ మధ్య ఉమ్మడి వారసత్వాన్ని బలోపేతం చేస్తోంది.

# పదో తరగతి విద్యార్థినిని చితకబాదిన ఇంటర్ విద్యార్థులు

నల్గొండ, డిసెంబర్ 2:అందరూ నిద్రిస్తున్న క్రమంలో అర్ధరాత్రి పదో తరగతి విద్యార్థిని ఇంటర్ విద్యార్థులు చితకబాది గాయపరిచారు. ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ కావడంతో సంఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. మోటకొండూరు మండలం చాడ గ్రామానికి చెందిన విద్యార్థి రాజాపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. విద్యార్థిపై ఇంటర్ చదువుతున్న విద్యార్థులు శనివారం అర్ధరాత్రి క్రికెట్ బ్యాట్, వికెట్లతో దాడి చేశారు. విద్యార్థిని చితకబాదుతున్న దృశ్యాలను తోటి విద్యార్థి సెల్ ఫోన్‌లో చిత్రీకరించి ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేయడంతో వైరల్ అయ్యాయి. ఇన్‌స్టాలో చూసిన బంధువు విద్యార్థి తల్లిదండ్రులకు తెలిపడంతో వారు వచ్చి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌ను నిలదీశారు. ఇంత పెద్ద ఎత్తున దాడి జరిగినా కూడా విద్యార్థి తల్లిదండ్రులకు తెలపకపోవడంతో వారితో పాటు బంధువులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ తోపాటు ఉపాధ్యాయులను మూడు గంటల పాటు నిలదీస్తూ దాడి చేసిన విద్యార్థులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

గురుకులంలో ఉత్తమ బోధన అందిస్తారని నమ్మి తమ కొడుకును పంపించామని, ఇంత దారుణంగా సీనియర్ విద్యార్థులు దాడి చేస్తే గురుకుల ఉపాధ్యాయులు పట్టించుకోలేదని దుయ్యబట్టారు. పాఠశాలలో పర్యవేక్షణ, క్రమశిక్షణ పూర్తిగా లోపించడం వల్లే విద్యార్థులు ఇలా బరితెగించి తోటి విద్యార్థులపై దాడి చేస్తున్నారన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం) నే గెలిపించాలి : భూక్యా వీరభద్రం



ఖమ్మం, డిసెంబర్ 2:: ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థులనే గెలిపించాలని ఆ పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం ప్రజలను కోరారు. మంగళవారం కారేపల్లిలో మండల కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం కేసగాని ఉపేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో భూక్యా వీరభద్రం మాట్లాడుతూ.. స్థానికంగా ఏ సమస్య వచ్చినా సీపీఐ(ఎం) నాయకత్వం ముందుండి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తుందన్నారు. పోడు భూములు, స్థానిక సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. సీపీఐ(ఎం) తోనే పేదలకు ప్రభుత్వ పథకాలు, పారదర్శక సాధ్యమని గతంలో నిరూపితమైన పలు సందర్భాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. పైరవీకారులకు పెత్తనం ఇస్తే గ్రామాల్లో కయ్యాలు పెట్టడం, జేబులు నింపుకోవడం చేస్తారని ప్రజలు దానిని గుర్తెరిగి అందరికి అందుబాటులో ఉండే సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

సింగరేణి మండలంలో సీపీఐ(ఎం) పోటీ చేస్తున్న గ్రామ పంచాయతీలకు అభ్యర్థులను ప్రకటించారు. బాజుమల్లాయిగూడెంకు బచ్చల స్వర్ణలత, పాటిమీదిగుంపు సూరబాక ధనమ్మ, చీమలపాడు అజ్మీర జ్యోతి, బోటితండా బానోత్ కిషన్, ఎర్రబోడు వజ్జా లక్ష్మి, గాదెపాడు భూక్యా లక్ష్మణ్, కోమట్లగూడెం ఈసం లక్ష్మి, విశ్వనాథపల్లి బానోత్ రవి, సింగరేణి ఇల్లంగి పిచ్చయ్య, ఉసిరికాయలపల్లి బానోత్ సరోజిని, మాధారం భూక్య రజని లను సర్పంచ్ అభ్యర్థులుగా నిలుపుతున్నట్లు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కె.నరేంద్ర తెలిపారు. బలం ఉన్న గ్రామ పంచాయతీల్లో అభ్యర్థులను నిలపడం, భావసారూప్యత గల పార్టీలకు మద్దతు ఇవ్వటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మెరుగు సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యుడు మెరుగు రమణ, నాయకులు వజ్జా రామారావు, కొండబోయిన ఉమావతి పాల్గొన్నారు.

# భారత్-రష్యా సంబంధాలపై పుతిన్ అధికార ప్రతినిధి కీలక ప్రకటన



న్యూఢిల్లీ, డిసెంబర్ 2: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటనకు ముందు.. భారత్-రష్యా సంబంధాలపై పుతిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ కీలక ప్రకటన చేశారు. వాణిజ్యలోటు విషయంలో భారత్ ఆందోళనలు తమకు తెలుసన్నారు. అందుకే దాన్ని బ్యాలెన్స్ చేసేందుకు దిగుమతులను గణనీయంగా పెంచుకుంటామని హామీ ఇచ్చారు.

అదేవిధంగా ఉగ్రవాదంపై కలిపి పోరాడేందుకు సిద్ధమని తెలిపారు. ద్వైపాక్షిక వాణిజ్యంపై ఇతర దేశాల ఒత్తిడి లేని వ్యాపార విధానాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలో పుతిన్ భారత పర్యటనకు రానున్నారు. ఈ తరుణంలో రష్యా నుంచి ఇలాంటి ప్రకటన వెలువడడం గమనార్హం. అమెరికా ఆంక్షలు విధించినప్పటికీ.. భారత్‌కు చమురు సరఫరా తగ్గకుండా చూసేందుకు రష్యా ప్రయత్నిస్తోందని పెస్కోవ్ తెలిపారు.

భౌగోళిక రాజకీయాలకు అతీతంగా పనిచేసే ఒక వాణిజ్య వ్యవస్థను అభివృద్ధి చేయాలని రష్యా కోరుకుంటున్నట్లు వెల్లడించారు. ఇరుదేశాల ద్వైపాక్షిక వాణిజ్యం 2030 నాటికి 100 బిలియన్ డాలర్లకు చేరుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. రక్షణ సహకరాన్ని కూడా మరింత విస్తరిస్తామని తెలిపారు. ఉక్రెయిన్ సంక్షోభంపై అమెరికా మధ్యవర్తిత్వం 'చాలా ప్రభావవంతంగా' ఉందని, వారి ప్రయత్నాలు ఫలిస్తాయని ఆశిస్తున్నామని అన్నారు.

పుతిన్ రెండు రోజుల పర్యటన నిమిత్తం భారత్‌కు రానున్నారు. ప్రధాని మోదీ ఆహ్వానం మేరకు ఈ నెల 4, 5 తేదీల్లో ఆయన పర్యటించనున్నారు. ఇరు దేశాల 23వ వార్షిక శిఖరాగ్ర సదస్సులో వాణిజ్యం, రక్షణ తదితర అంశాలపై చర్చించనున్నారు. ఈ సందర్భంగా కొన్ని కీలక ఒప్పందాలూ కుదిరే అవకాశం ఉంది. భారత్‌పై అమెరికా సుంకాలు విధించిన నేపథ్యంలో ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

# ప్రజ్ఞా వికాస్ పోటీలకు కిడ్స్ కాన్వెంట్ విద్యార్థుల ఎంపిక



రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 2:(నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రెయిన్బో స్కూల్ లోశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి ప్రజ్ఞా వికాస్ జిల్లాస్థాయి పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో వేములవాడ కిడ్స్ కాన్వెంట్ హైస్కూల్ లో చదువుతున్న పి సాత్విక వ్యాస రచన పోటీలలో మొదటి బహుమతి పొందింది. ఎలాక్యూషన్ పోటీలలో మొదటి స్థానం పదవ తరగతి చదువుతున్న ఎన్ నందిని, రెండవ స్థానాన్ని వి నిత్యశ్రీ గెలుచుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ముచింతల్ లో జరిగే ప్రజ్ఞా వికాస్ పోటీలకు ఎన్నిక అయ్యారు. రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలలో పాల్గొంటారని కిడ్స్ కాన్వెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ తెలియజేశారు. విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎన్నిక కావడం గర్వకారణంగా ఉందని అన్నారు. విద్యార్థులను కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ కరస్పాడెంట్ నరాల దేవేందర్ అభినందించారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: **BAISA DEVADAS.**
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com